మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 39 గురువారం 10 - 07 - 2025 పేజీలు: 8 వెల: 4

## ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర కీలకం



3లో..

# ఇష్టారాజ్యం

- విచ్చలవిడిగా యువత డ్రైవింగ్
- మైనర్లు సైతం రయ్...రయ్
- ప్రాణాలు గాలిలో కలుస్తున్నా కనిపించని మార్పు

## అధికారుల నిర్లక్ష్యం ఓ కారణమా ?

మనగళం, కర్నూలు క్రైం: రోడ్డు ప్రమాదాలపై పోలీసులు అవగాహన కల్పిస్తున్నా ప్రజల్లో ఏమాత్రం మార్పు కనిపించడంలేదు. ప్రత్యేకించి యువత విచ్చలవిడిగా డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. ద్విచక్రవాహనంపై ముగ్గురు,నలుగురు వెళ్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతూనే ఉన్నారు. మైనర్లు సైతం రయ్...రయ్ అంటూ షికార్లు కొడుతున్నా పోలీసులు పట్టించుకోవడంలేదనే విమర్శలు లేకపోలేదు. బస్టాండ్, వెంకటరమణ కాలనీ,రాజ్ విహార్, గాయత్రి ఎస్టేట్, నంద్యాల చెక్ పోస్ట్, హౌసింగ్ బోర్డు, మార్కెట్ యార్డ్ పరిసరాల్లో ఉదయం సాయంత్రం స్కూల్, కాలేజీ టైంలో మైనర్లు మితి మీరిన వేగంతో డ్రైవింగ్ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన సంఘటనలు కోకొల్లలు. భారత మోటారు వాహన చట్టం ప్రకారం మైనర్లు



2 లో..

వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై రూ. 25,000 జరిమానా విధిస్తారు. అయినా మైనర్ల బైక్ నడుపుతున్నారంటే

## ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను

- చంద్రబాబు, పవన్, లోకేశ్ లకు ధన్యవాదాలు
- నెల్లూరు రాజకీయాల్లో నల్లపరెడ్డి, ప్రశాంతి రెడ్డి మాటల యుద్ధం
- ప్రశాంతి రెడ్డికి మద్దతుగా నిలిచిన కూటమి నేతలు, ప్రజా సంఘాలు



మన గళం, అమరావతి : నెల్లూరు జిల్లా రాజకీయాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పందించారు. మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తనపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండిస్తూ, తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె వీడియో సందేశం ద్వారా



## కుప్పకూలిన గంభీర వంతెన

- ఘటనలో తొమ్మిది మంది మృతి
- వంతెనతో పాటు నదిలో పడిపోయిన ఐదు వాహనాలు
- పలువురిని సురక్షితంగా కాపాడిన సహాయక బృందాలు

మన గళం డెస్క్ : గుజరాత్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. వడోదర, ఆనంద్ జిల్లాలను కలిపే గంభీర నదిపై ఉన్న పురాతన వంతెన బుధవారం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటన సమయంలో వంతెనపై నుంచి వెళుతున్న ఐదు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ ప్రమాదంలో కనీసం తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా, పలువురిని


2 లో..



## మెయిల్స్ వ్యవహారంపై సీఎం సీరియస్

- ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీస్తున్న వైసీపీ
- వైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తాం
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా వివిధ సంస్థలకు ఈ మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పెట్టుబడులు అడ్డుకునేలా వైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం నాడు అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ.. పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థకు మెయిల్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లల్లో పెట్టుబడులు పెట్టొద్దంటూ ఏకంగా 200 దేశ, విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ మెయిళ్లు పెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీనే తమ పార్టీ సానుభూతిపరులతో ఈ మెయిళ్లు పెట్టించిందని సీఎంకు ఆధారాలు చూపించారు పయ్యావుల. తప్పులు చేసి.. ఆ తప్పులను ప్రత్యర్థుల మీదకు నెట్టేయడమనే కుట్రలను మొదటి నుంచి వైసీపీ అమలు చేస్తూనే ఉందన్నారు సీఎం. నిధులు రాకుండా తెర వెనుక అడ్డుకోవడం.. పథకాలు




## వంతెన కూలిన ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



మన గళం, న్యూఢిల్లీ : గుజరాత్ రాష్ట్రంలో బ్రిడ్జి కూలిన ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ

2 లో..

## గుజరాత్ యూనివర్సిటీలో కలకలం

- 100 మందికిపైగా విద్యార్థులకు అస్వస్థత
- భోజనం చేసిన కొన్ని గంటల తర్వాత విరేచనాలు, వాంతులు



మన గళం, గుజరాత్‌లోని ఓ యూనివర్సిటీ లో కలకలం చోటు చేసుకుంది. దాదాపు 100 మందికిపైగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు వారంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వడోదరలోని మహారాజా సాయాజీరావు విశ్వవిద్యాలయంలోని ఎస్‌డీ హాల్ హాస్టల్‌లో 100 మందికిపైగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం రాత్రి సమయంలో హాస్టల్‌లో డిన్నర్ చేసిన తర్వాత వారంతా ఇబ్బందికి గురయ్యారు. భోజనం చేసిన కొన్ని గంటల తర్వాత విద్యార్థులు విరేచనాలు, వాంతులు, తీవ్రమైన కడుపు నొప్పితో ఇబ్బంది పడ్డారు. మెస్‌లో భోజనం చేసిన సుమారు 350 మంది విద్యార్థుల్లో 100 మందికిపైగా విద్యార్థుల్లో ఫుడ్ ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించాయి. హాస్టల్ యాజమాన్యం వెంటనే విద్యార్థులను చికిత్స నిమిత్తం గోత్రి,

2 లో..

## రైతులకు అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది

- వచ్చేది మా ప్రభుత్వమే గుర్తుపెట్టుకోండి..
- వైసీపీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి సాయం సమయానికి అందించాం
- కూటమి ప్రభుత్వంలో ఆర్బీకేలు నిర్వీర్యం అయ్యాయి

2లో..



## రాష్ట్రం ప్రశాంతంగా ఉండడం జగన్‌కు ఇష్టం లేదు

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి



మన గళం, కడప : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. వైఎస్ జగన్ బంగారుపాళ్యంపర్యటనపై ఆర్ శ్రీనివాసరెడ్డి బుధవారం కడపలో విలేకర్లతో మాట్లాడుతూ.. జగన్

2 లో..

## కుప్పకూలిన గంభీర వంతెన



సహాయక బృందాలు సురక్షితంగా ఒడ్డుకు చేర్చాయి. ప్రమాద విషయం తెలియగానే అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. నదిలో గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగిస్తున్నారు. అయితే, ఈ వంతెనకు గతేడాది మాత్రమే మరమ్మతులు చేపట్టడం గమనార్హం. అంతేకాకుండా, దీనిపై ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి మూడు నెలల క్రితమే రూ. 212 కోట్ల వ్యయంతో కొత్త వంతెన నిర్మాణానికి ఆమోదం తెలిపారు. కొత్త వంతెన కోసం డిజైన్, టెండర్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైన తరుణంలో ఈ దుర్ఘటన జరగడం విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద స్థలానికి చీఫ్ ఇంజనీర్, బ్రిడ్జ్ డిజైన్ బృందంతో పాటు నిపుణులను పంపించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పాత వంతెన మరమ్మతులపై, దాని నాణ్యతపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### వంతెన కూలిన ఘటనపై

## ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

నిధి కింద బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతి చెందిన ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 2లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న గంభీర్ వంతెన బుధవారం ఉదయం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది . దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. గుజరాత్‌లోని వడోదర–ఆనంద్ పట్టణాలను కలుపుతున్న ఈ వంతెనను 45 ఏళ్ల క్రితం నిర్మించారు. అయితే, చాలా కాలంగా ఈ వంతెన శిథిలావస్థకు చేరినట్లు స్థానికులు తెలిపారు. తాజా ఘటనతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. మరోవైపు ప్రమాద స్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నదిలో పడిన వాహనాలను తొలగించడానికి వడోదర అగ్నిమాపక శాఖ బృందాలు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు చర్యలు తీసుకుంటున్నాయి. మరోవైపు ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## గుజరాత్ యూనివర్సిటీలో కలకలం



సాయాజీ ఆసుపత్రులకు తరలించారు. ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. కలుషితమైన ఆహారం వల్ల ఈ పరిస్థితి తలెత్తినట్లు అనుమానిస్తున్నారు. అయితే, అదృష్టవశాత్తూ విద్యార్థుల పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనతో వర్సిటీ హాస్టల్‌లో ఆహార భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు వర్సిటీకి చేరుకొని హాస్టల్ మెస్‌నుంచి శాంపిల్స్ కలెక్ట్ చేసుకున్నారు. మరోవైపు హాస్టల్ మెస్‌లో అందించే ఆహారం నాణ్యత విషయంలో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ నాణ్యత విషయంలో గతంలో చాలాసార్లు హాస్టల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అయినప్పటికీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి ఇలా నాసిరకం ఆహారం తింటున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాజా ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇష్టారాజ్యం



అధికారుల నిర్లక్ష్యమా.... తల్లిదండ్రుల నిర్లక్ష్యమా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు బాటసారులు.

**– పోలీసులు తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు**

రోడ్డు నిబంధనలు పాటించకుండా యువత డ్రైవింగ్ చేస్తున్నాపోలీసులు పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మోటారు వాహన చట్టాలపై అవహన కల్పిండంలో పోలీసులు విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాహన చట్టం ప్రకారం 16 ఏళ్లు ఉన్న ప్రతిఒక్కరూ 50 సీసీ సామర్థ్యం కలిగిన వాహనం నడిపేందకు రవాణా శాఖ అధికారులు నిబంధనల ప్రకారం డ్రైవింగ్ లైసన్స్ మంజూరు చేస్తారు. అయితే ఈ విషయంపై పోలీసులు, రవాణాశాఖ అధికారులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలేదనే విమర్శలు ఉన్నాయి. ఏడాదికోసారి రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని రవాణాశాఖ అధికారులు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న విషయం తెలిసిందే. అయితే కళశాలల్లో అవగహన సదస్సులు నిర్వహిస్తున్నారే తప్పా మోటార్ వాహనచట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంలో విఫలం అవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మెయిల్స్ వ్యవహారంపై సీఎం సీరియస్

అమలు చేయడం లేదని ప్రజల్లో దుష్ప్రచారం చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా 200 కంపెనీలకు ఈ మెయిళ్లు పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పలువురు మంత్రులు కోరారు. దీనికి స్పందించిన సీఎం.. ఏపీ బ్రాండ్ దెబ్బ తీసేలా ఈ మెయిళ్లు పెట్టిన అంశంపై విచారణకు ఆదేశిస్తామన్నారు. మామిడి రైతుల విషయంలోనూ వైసీపీ ఇదే విధంగా తప్పుడు అంశాలను దుష్ప్రచారం చేస్తోందన్నా సీఎం. అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని ఈ సందర్భంగా పలువురు మంత్రులు గుర్తు చేశారు.

## రైతులకు అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది



మన గళం, చిత్తూరు : రైతులకు అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది.. 76వేల మామిడి రైతు కుటుంబాల్లో ఎంతమందికి కేజీకి రూ. 12 ఇచ్చారు.. కనీసం రూ. 3 రూపాయలు కూడా కేజీకి దక్కడం లేదు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి సాయం సమయానికి అందించాం.. కూటమి ప్రభుత్వంలో ఆర్బీకేలు నిర్వీర్యం అయ్యాయి.. అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైంది.. అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ బుధవారం చిత్తూరు జిల్లాలో పర్యటించారు. బంగారుపాళ్యం మార్కెట్‌యార్డును సందర్శించిన జగన్.. మామిడి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పండించిన పంటను విక్రయించేందుకు రైతులు కష్టాలు పడుతుండటం.. పల్ప్ పరిశ్రమల దగ్గర రోజుల తరబడి పడిగాపులు కాస్తుండటంతో వైసీపీ అధ్యక్షుడు జగన్.. వారి సమస్యలు నేరుగా అడిగి తెలుసుకునేందుకు బంగారు పాళ్యం మార్కెట్ యార్డును సందర్శించి రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు.. అనంతరం జగన్ మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని.. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానంటూ జగన్ పేర్కొన్నారు. జగన్ వస్తున్నాడని వేలాది మంది పోలీసులను మొహరించారని.. రైతులను రానీయకుండా అడ్డుకున్నారంటూ ఆరోపించారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎస్పీ హుకుం జారీ చేశారు.. ఎందుకు ఈ ఆంక్షలు అంటూ ప్రశ్నించారు. అయినా.. పోలీసుల అడ్డంకులను ఛేదించి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారన్నారు. ఏ పంటకు కనీస గిట్టుబాటు ధర ఎందుకు లేదని ప్రశ్నించారు. 76వేల మామిడి రైతుల కుటుంబాల్లో ఎంతమందికి కేజీకి రూ. 12 ఇచ్చారని.. కనీసం రూ. 3 రూపాయలు కూడా కేజీకి దక్కడం లేదన్నారు. ప్రతి రెతు నుంచి కేజీకి మామిడికి రూ. 12 చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామిడికి తమ ప్రభుత్వ హయాంలో కిలో రూ. 22 నుంచి రూ. 29 వరకు అందిందని జగన్ పేర్కొన్నారు. కొనుగోళ్లలో ఎందుకంత జాప్యం జరగుతుంది.. జిల్లాలో మామిడి కొనుగోలు మే మొదటి వారంలో ఎందుకు మొదలు పెట్టలేదంటూ ప్రశ్నించారు. జూన్ రెండో వారం నుంచి మామిడి కొనుగోలు చేయడంతో పంట మార్కెట్ ను ముంచెత్తిందని.. కంపెనీలు ధరలు తగ్గించాయని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయని.. కానీ రైతులకు ధర దక్కలేదన్నారు. పొరుగు రాష్ట్రం కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే కిలో మామిడి రూ. 16 చొప్పున కొన్నారని.. ఇక్కడ ఎందుకు కొనుగోలు చేయలేదన్నారు. మామిడిని గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటాడు.. వచ్చేది జగన్ ప్రభుత్వమే.. గుర్తుపెట్టుకోవాలంటూ మాజీ సీఎం జగన్ పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను

కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘటనతో నెల్లూరు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఈ కష్ట సమయంలో తనకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. సభ్య సమాజం తలదించుకునేలా తనపై జరిగిన మాటల దాడిని ఖండిస్తూ అండగా నిలిచిన తెలుగుదేశం కుటుంబసభ్యులకు, ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. వీరితో పాటు మంత్రులు, ఎంపీలు, తోటి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, పార్టీ నేతలకు పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. తన కోసం క్షేత్రస్థాయిలో పోరాడిన మహిళలకు, జిల్లావ్యాప్తంగా తరలివచ్చి సంఘీభావం ప్రకటించిన తన భర్త వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి అభిమానులకు, కోవూరు నియోజకవర్గ కూటమి నాయకులకు తాను రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. మీడియా మిత్రులకు కూడా ఆమె ధన్యవాదాలు తెలిపారు. అందరి మద్దతుతో మనోధైర్యాన్ని కూడగట్టుకుని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రశాంతి రెడ్డి ఆ వీడియోలో భరోసా ఇచ్చారు.

## రాష్ట్రం ప్రశాంతంగా ఉండడం జగన్‌కు ఇష్టం లేదు

దండుపాళ్యం లాగా బంగారుపాళ్యం వెళ్లారని అభివర్ణించారు. పార్టీ ఉనికి కోసం వైఎస్ జగన్ పాట్లు పడుతున్నారని మండిపడ్డారు. గత వైసిపీ ప్రభుత్వంలో మామిడి రైతులు నష్టపోతే ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వైఎస్ జగన్ పట్టించుకో లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కేవలం పరామర్శల పేరుతో ఆయన విధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్ళామన్నారు. కూటమి పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. కడప వైసిపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా రప్ఫా రప్ఫా అని మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసినందుకే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పి.. 11 సీట్లకు పరిమితం చేశారని వివరించారు. నెల్లూరు జిల్లా వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలు నీచ సంస్కృతికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. మళ్ళీ అధికారంలోకి రావాలని వైఎస్ జగన్ విఫల యత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉండటం జగన్‌కు ఇష్టం లేదన్నారు. వైసీపీని తిరస్కరించాలంటూ ఈ సందర్భంగా ప్రజలకు టీడీపీ నేత శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు.

## భార్య చనిపోయిందని నమ్మబలికి రెండో పెళ్లి

### – కట్‌చేస్తే రూ. 28 కోట్లతో పరార్!



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: అతనికి భార్య ఉన్నప్పటికీ, చనిపోయినట్లు నకిలీ డెత్ సర్టిఫికేట్‌ను చూపించాడు. దీంతో అతని మాటలు నమ్మిన నాగమణి పెళ్లికి అంగీకరించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో శివప్రసాద్ నాయుడిని 2022 అక్టోబర్‌లో కర్ణాటకలోని బంగారు తిరుపతి ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. అక్కడే ఇద్దరు కాపురం పెట్టారు. కొన్నాళ్ల తర్వాత తనకు ఆర్‌బీఐ నుంచి రూ. 1,700 కోట్ల లాటరీ తగిలిందని శివప్రసాద్ నాయుడు ఓ పత్రాన్ని చూపించాడు. ఈ మొత్తం రావాలంటే పన్నుల రూపంలో రూ. 15 కోట్లు చెల్లించాలని నాగమణిని నమ్మించాడు. దీంతో ఆమె తన బ్యాంకు ఖాతాలో ఉన్న దాదాపు రూ. 3 కోట్ల నగదును శివప్రసాద్, అతని అన్న చక్రవర్తి, వదిన హేమలత బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసింది. రూ. 15 కోట్ల విలువ చేసే భూములు, రూ. 10 కోట్ల విలువ చేసే భవనాన్ని విక్రయించి మొత్తం రూ. 28 కోట్లు శివప్రసాద్‌కు అప్పగించింది. రోజులు గడుస్తున్నా ఆర్‌బీఐ నుంచి రూ. 1,700 కోట్లు ఇంకా రాలేదని నాగమణి ప్రశ్నించినప్పుడల్లా మాయమాటలు చెప్పి తప్పించుకునేవాడు. ఓ సారి గట్టిగా నిలదీయడంతో చంపేస్తానని నాగమణిని బెదిరించాడు. గతేడాది డిసెంబరులో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అతడ్ని వెతుక్కుంటూ బంగారుపాళ్యానికి వెళ్లిన నాగమణికి ఊహించని షాక్ తగిలింది. శివప్రసాద్ నాయుడికి భార్యతోపాటు ఎనిమిదేళ్ల కూతురు ఉందని తెలిసి విస్తుపోయింది. దీనిపై గట్టిగా నిలదీయడంతో అందరూ కలిసి ఆమెపై దాడిచేసి, చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో బాధితురాలు తనకు న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్పీ విచారణకు ఆదేశించారు.

# మహిళలను గౌరవించే సంస్కృతిని వైసీపీ నేతలు అలవర్చుకోవాలి

– సోమిశెట్టి వెంకటేశ్వర్లు



మనగళం, కర్నూలు సిటీ: నెల్లూరు జిల్లా కొవ్వూరు టిడిపి మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరి కాదని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఖండించారు. ఇప్పటికైనా వైసిపి నేతలు మహిళలను గౌరవించే సంస్కృతిని అలవర్చుకోవాలని సూచించారు. మహిళలను లక్ష్యంగా చేస్తూ కొంత మంది వైసిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు. బుధవారం సోమిశెట్టి స్వగృహం నందు విలేకరులతో మాట్లాడారు. మాట్లాడారు. ప్రతి కుటుంబంలో మహిళలు ఉన్నారనే విషయాన్ని వైసిపి ముఖ్య నేతలు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆ దేశం,ఆ రాష్ట్రం, ఆ కుటుంబం సుభిక్షంగా ఉంటుందని మన పూర్వికులు చెప్పిన అక్షర సత్యాలను వైసీపీ పెద్దలు గ్రహించాలని హితవు పలికారు. మహిళలు వైసిపి నాయకులకు ఎందుకంత చులకనగా కనబడుతున్నారో మాకు అర్థం కావడం లేదన్నారు. ప్రతి ఇంట్లో ఒక భార్య, అమ్మ ,చెల్లి ,కూతురు ,అడ బిడ్డలు ఉంటారనే విషయాన్ని వైసిపి అధినాయకత్వం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఏ మహిళల గురించైనా మాట్లాడేటప్పుడు తమ కుటుంబంలోనూ మహిళలు ఉన్నారనే విషయాన్ని గుర్తుంచు కోవాలని సూచించారు. తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేసిన ప్రభుద్ధుడు మాజీ సీఎం వైఎస్ జగన్ అని, ఆ పార్టీ నాయకులకు సైతం అదేతీరును మహిళలను కించ పరుస్తున్నారని మండిపడ్డారు. సొంత బాబాయి కూతరును సైతం అవమానించిన విషయాన్ని గుర్తు చేసిన సోమిశెట్టి మహిళల తిరుగుబాటు చవిచూడాల్సి వస్తుందని జగన్ ను హెచ్చరించారు.

# పొగాకును పూర్తిగా కొనుగోలు చేయాలి



మనగళం, కర్నూలు సిటీ: రైతులు దగ్గర ఉన్న పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, సహాయ కార్యదర్శి ఏ కృష్ణ, గొందిపర్ల మాజీ సర్పంచ్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి ఇంటి ఎదుట నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకును కంపెనీలు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా కల్లూరు, ఓర్వకల్లు, కర్నూలు, వెల్దుర్తి మండలాల్లో పొగాకును విస్తారంగా సాగు చేశారన్నారు. కానీ ఈ సంవత్సరం కంపెనీలు ఐక్యమై రేటును పూర్తిగా తగ్గించారన్నారు. అంతేకాక రైతుల దగ్గర మిగిలి ఉన్న పొగాకును పూర్తిగా కొనుగోలు చేయడం లేదన్నారు. కర్నూలు జిల్లా కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పొగాకు రైతుల అందరి పొగాకు కొనుగోలు చేసేటట్ల సహాయం అందించాలని వారు ఎమ్మెల్యేను వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కల్లూరు, ఓర్వకల్లు, కర్నూలు, వెల్దుర్తి మండలాల రైతులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి...



మనగళం, కర్నూలు సిటీ: ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు విడనాడాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ సహాయ కార్యదర్శి ఏ కృష్ణ జిల్లా నాయకులు ఆంజనేయులు శ్రీనివాసులు శ్రీనివాసరెడ్డి నరసింహారెడ్డి బస్తిపాడు మద్దిలేటి డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం అవలభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవాప్త సమ్మెలో భాగంగా బుధవారం కార్మిక సంఘాలు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా కార్మికులు,రైతులు, నాయకులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నిదాలు చేశారు. రాస్తారోకో చేపట్టడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధనాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షలకు పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూ నే కార్పొరేట్లకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. రైతులకు సబ్సిడీలు తగ్గించడం ఫలితంగా ఆత్మహత్యలు జరుగుతున్నాయని వాపోయారు. ఎన్నో సంవత్సరాలుగా కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని పరిశ్రమాధిపతులకు అనుకూలంగా పని గంటలు పెంచే స్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులు కాలరాస్తున్నారని, సంఘం పెట్టుకునే అవకాశం లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధనాలు అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.




**– జర్నలిస్టుల హక్కుల చట్టాలను పునరుద్ధరించాలి**

మనగళం, కర్నూలు సిటీ:కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టు చట్టాలను వెంటనే పునరుద్దరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరంట్లప్ప, ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు డి.హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నగర అధ్యక్షుడు ఎం.శివశంకర్ అధ్యక్షతన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏపీడబ్ల్యూజేఎఫ్ మద్దతు తెలిపింది. జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు కార్మిక, ఉద్యోగ, పెన్షనర్లు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని నిరసన వ్యక్తం చేసింది. ఈసందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన 44 కార్మిక చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించి వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955, వేతనాల చెల్లింపు చట్టం 1958 ఉన్నాయన్నారు. వీటిని తక్షణమే పునురుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ రమేష్, జిల్లా నాయకులు సునీల్ కుమార్, నగర గౌరవ అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి ఎర్రమల, సహాయ కార్యదర్శి బాబు, నాయకులు ప్రతాప్, మహ్మద్ రఫీ, పురుషోత్తం, బ్రహ్మయ్య, అనిల్ నర్సిరెడ్డి, మద్దిలేటి యాదవ్ పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర కీలకం



మనగళం, కర్నూలు కార్పొరేషన్: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర చాలా కీలకమైందని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం స్థానిక ఎస్బిఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బీఎల్‌లోలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్‌చే ఎన్నికల నిర్వహణపై బీఎల్‌వోలకు శిక్షణ ఇస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బీఎల్‌వోలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం నుండి 6 రోజులపాటు బీఎల్‌వోలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఒక్కో రోజు 50 మంది చొప్పున 258 మందికి శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్‌లు సుబ్బన్న, మంజూరు బాషా, ఆర్ఐ రాజు, సినియర్ అసిస్టెంట్ సాధిక్ తదితరులు, పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్

**– అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసిన స్పందించేలా శక్తి యాప్**

**– శక్తి వాట్సాప్ నంబర్ 7993485111**






మనగళం, కర్నూలు క్రైం: మహిళలు, విద్యార్థినుల భద్రతపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై పోలీసులు అవగహన కల్పిస్తున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శక్తి యాప్ పై శక్తి టీం ప్రతిఒక్కరికీ అవగహన కల్పిస్తున్నారు. విద్యార్థినులు, మహిళలకు శక్తియాప్ సేవలను వివరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో పోలీసులు సమావేశమై యాప్ పనితీరు, ప్రయోజనాలను విశదీకరిస్తున్నారు. అదేవిధంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడీ కేంద్రాలు తదితర ప్రదేశాలలో శక్తి యాప్ గురించి అవగాహన కల్పిస్తున్నారు.

శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉంటుందని, ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం సభ్యులు వివరిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112 మరియు ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని సూచిస్తున్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ పని చేస్తుందని ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

“శక్తి” వాట్సప్ నెంబర్... 7993485111

మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవడంతో పాటు “శక్తి” వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు. మహిళలు శక్తి వాట్సప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని పోలీసులు వివరిస్తున్నారు. అదేవిధంగా డయల్ – 112, 181, 1098, 1930 నెంబర్ల యెక్క ఉపయోగాలను మహిళలు, విద్యార్థినులకు వివరిసున్నారు. సోషల్ మీడియా ప్రభావం, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, బాల్యవివాహాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు తదితర విషయాలపై ప్రజలను చైతన్య పరుస్తున్నారు పోలీసులు.

# కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లలను రద్దు చేయాలి ఏఐటిసి సిఐటియు డిమాండ్




మన గళం కోడుమూరు: ఏఐటీయూసి. సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆ సంఘాల మండల కార్యదర్శులు. మద్దూరు చిన్న రాముడు. గుజరాతి పెద్ద వీరన్న గార్ల అధ్యక్షతన కార్మిక చట్టాలను కాపాడాలని కార్మికులపై అక్రమంగా నష్టం కలిగించే నాలుగు లేబర్ నల్ల చట్టాలను రద్దు చేయాలని కార్మికులందరూ సంత మార్కెట్ నుండి 400 మందితో అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమానికి. జిల్లా కేంద్రం నుండి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ అబ్దుల్లా. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు అలాగే స్థానిక నాయకులు సిపిఐ. సిపిఎం. పార్టీల మండల కార్యదర్శులు బి రాజు. కే రాజు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై నిర్బంధాలు పెడుతూ రకరకాల చట్టాలను తీసుకొచ్చింది దేశవ్యాప్తంగా సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన 22 సమ్మెలకు గాను ఈ సమ్మెకు చాలా వ్యత్యాసం ఉన్నది ఇతర 16 డిమాండ్లు ఉన్న అన్నిటిలోనూ లేబర్ కోడ్లను అడ్డుకోవడం ప్రధాన అంశం లేబర్ కోట్లు అమలులోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వంలోకి నెట్టబడతారు ఇలాంటి పరిస్థితుల్లో లేబర్ కోడ్లు అమలు చేస్తే కార్మికుల సంఘం పెట్టుకునే హక్కు పోతుంది ప్రస్తుతం లేబర్ కోడ్లు అమలు కాకుండానే గత పది సంవత్సరాల నుంచి కార్మికులపై అనేక ప్రయోగాలు సాగుతున్నాయి అవి గనుక అమలు అయితే కార్మికులు చేసిన కష్టాన్ని కూడా కడుపుకి తినే అదృష్టం లేకుండా పోతుంది కాబట్టి కార్మికులందరూ ఐకమత్యంతో పోరాటాలు చేస్తే ఈ నల్ల చట్టాలను అడ్డుకోవడానికి ఆస్కారం ఉంటుంది ప్రస్తుతం భారతదేశం అంతా ఎనిమిది గంటల పని విధానం అమలవుతుంటే మన రాష్ట్ర ప్రభుత్వం 12 గంటలు చేయాలని క్యాబినెట్లో నిర్ణయం చేస్తున్నది ఇది చాలా చట్ట విరుద్ధం ప్రస్తుతం పని చేస్తున్నటువంటి ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం ఐకెపి తదితర రంగాల కార్మికులపై రకరకాల యాపులు తీసుకొచ్చి పని ఒత్తిడి చేస్తున్నారు సంఘటిరంగ కార్మికుల విషయానికొస్తే ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేస్తే అమాలి కార్మికునికి ఆటో కార్మికునికి సాయంత్రం ఇంటికి పోయేసరికి 500 రూపాయలు కూడా చేతికి రావడం లేదు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల కుటుంబాలను పోషించలేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు 1990లో సుప్రీంకోర్టు అధ్యయనం చేసి స్వయంగా కేంద్ర ప్రభుత్వానికి జీవో ఇచ్చింది కార్మికులందరికీ 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని చెప్పింది కనీసం అందులో సగం కూడా అందని కార్మికులు ఉన్నారు ఏదో 10,000 ఇచ్చి చేదోలుకుంటున్నాయి ప్రభుత్వాలు పదివేల రూపాయలు ఇచ్చి సంక్షేమ పథకాలు మీకు రావు అని చెప్పేసి తెగేసి చెప్తున్నారు మరి కార్మికుల్లో పేదవాళ్ళు కనపడలేదా గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేసే మురికి మలమూత్రాలను ఎత్తేసి గ్రామాలను శుభ్రం చేస్తే వారికి ఇచ్చే వేతనం 10000 ఎంత దారుణం ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గానికి అంతా తీరని అన్యాయం చేస్తూ బడా పెట్టుబడిదారులకు సబ్సిడీల రూపంలో రాయితీల రూపంలో కోట్లాది కోట్ల రూపాయలు వారికి దారా దత్తం చేస్తున్నారు దేశంలో ఉన్నటువంటి జనాభాలో 90% జనం పేదవాళ్లే అలాంటి పేదవాళ్లకు గోడు పట్టించుకునే నాధుడే లేక పోతున్నారు దేశంలో ప్రవేటీకరణ అతివేగంగా పెరుగుతా ఉంది కుబేరుల జాబితా పెరుగుతూనే ఉంది పేదల నిరుపేదలుగా మారుతున్నారు ఈ దేశంలో రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు పెరుగుతున్నాయి ప్రతి మనిషి మీద వందల వేళలో అప్పు భారం ఉంది మరి దేశాన్ని పాలిస్తున్నటువంటి పాలకులు దేశం ఇంత అప్పుల్లో ఉంది అని ఒక్కసారైనా ఆలోచించారా లేకపోతే ఎంపీ అయినా ఎమ్మెల్యే అయినా మంత్రి అయినా ముఖ్యమంత్రి అయిన ఇంత అప్పు ఉంది అని ఒకరైన ఆత్మహత్య చేసుకున్నారా ఎవరు చేసుకోలేదు ఆత్మహత్యలు చేసుకుంది ఎవరు ? పంట పండలేదు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు అని రైతు ఆత్మహత్య చేసుకున్నాడు చదువుకొని తల్లిదండ్రులకు భారమై ఉద్యోగం రాక నిరుద్యోగినైపోయాను అని చదువుకున్నవాడు ఆత్మహత్య చేసుకున్నాడు కుటుంబాలను పోషించే లేక అప్పుల బాధతోపేదవాడు ఆత్మహత్య చేసుకుంటున్నాడు ఇలా ప్రజలే ఆత్మహత్య చేసుకుంటున్నారే తప్ప ప్రజల కోసం దేశం కోసం ఏ నాయకుడు ఆత్మహత్య చేసుకోలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలని ఈ సమ్మె నిర్వహించడం జరిగింది . ఇకనైనా ప్రభుత్వాలు కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అక్రమంగా తెచ్చినటువంటి నాలుగు నల్ల చట్టాలను రద్దుచేసి కార్మికుల కనీస వేతనం 26,000 ఇచ్చి వారికి ఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి పని భద్రత కల్పించి కార్మికులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శేషు యాదవ్. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి. రైతు సంఘం మండల కార్యదర్శి మనోహర్. ఆటో యూనియన్ నాయకులు మధు. సిఐటియు. నాయకులు గఫూర్మియ. అంగన్వాడి నాయకురాలు సూలమ్మ. ఆశ యూనియన్ నాయకురాలు సువేదా. సిపిఐ మహిళా సంఘం నాయకురాలు సులోచన. ఐకెపి నాయకులు వెంకటస్వామి. గ్రామపంచాయతీ నాయకులు మద్దిలేటి. హమాలి సంఘం నాయకులు బజారి. మండల పరిధిలోని ఆశ. అంగన్వాడి. మధ్యాహ్న భోజనం. హమాలీ. ఆటో. ఐకెపి. గ్రామపంచాయతీ. స్వచ్ఛభారత్. రైతు సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం.తదితర కార్మికులు పాల్గొన్నారు

## కావడిలో పాతలగంగా జలాన్ని శ్రీశైలం తీసుకెళ్తున్న కోల్కత్తా భక్తులు



మనగలం : శ్రీశైలం ప్రాజెక్ట్ కోల్కతా నుంచి శ్రీశైలంకి శివ భక్తులు 15 మంది వచ్చి శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తిన వెంటనే కవడిలో కాలినడకన వచ్చి శ్రీశైలం డ్యాం పాతల గంగ లో నీరు కావడిలో తీసుకొని కాలినడకలో శ్రీశైలం వెళ్లి ఆ యొక్క పాతాళ గంగ నీరు దేవస్థానం కి సమర్పించి వాళ్ళ మొక్కలను తీర్చుకుంటారు ,,, ప్రతి సంవత్సరం డ్యామ్ గేట్లు ఎప్పుడైతే ఎత్తుతారో అప్పుడు కోల్కత్తా నుంచి బయలుదేరి శ్రీశైలం కి వ చ్చి మరి శ్రీశైలం నుంచి కోల్కత్తా కి కాలి నడక తిరుగు ప్రయాణం సాగిస్తారు ఇలా కాలినడకన వెళ్లి శ్రీశైలం శివుడు దగ్గరికి వెళ్లి ముక్కు తీర్చుకుంటారు

## డ్యాం నుంచి 3 గేట్ల ద్వారా నీళ్లు విడుదల



మనగలం : శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారటంతో నిన్న సీ.ఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా నాలుగు గేట్లు ఎత్తి దిగువన నాగార్జున సాగర్ కు నీటిని విడుదల చేశారు. అయితే ఇన్ ఫ్లో క్రమంగా తగ్గడంతో ఉదయం పది గంటల తర్వాత ఒక గేటును మూసి, మూడు గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు ఇరిగేషన్ అధికారులు. ఎగువ పరివాహ ప్రాంతాల నుంచి 1,85,988 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యామ్ కు చేరుతుంది. శ్రీశైల గరిష్ట నీటిమట్టం 885 కాగా ప్రస్తుతం 882.20 అడుగులు గా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 215 టీ.ఎం.సి. లు కాగా ప్రస్తుతం 200.1971టి.ఎం.సి లు గా ఉంది. మూడు గేట్ల ద్వారా 80,370 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కుడి ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా 67,653 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తంగా 1,48,023 క్యూసెక్కుల ఔట్ ఫ్లో గా ఉంది.


## ఊయల సేవ



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (09.07.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించ బడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి... పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.




## అంకాళమ్మ అమ్మవారికి బోనం సమర్పణ





మనగళం శ్రీశైలం : ఆషాఢమాస మూలా నక్షత్రం సందర్భంగా లోకకల్యాణం కోసం ఈ రోజు (09.07.2025) శ్రీశైల మహాక్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి దేవస్థానం తరుపున బోనం సమర్పించబడింది. ఈ సందర్భంగా అంకాళమ్మ అమ్మవారికి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ ఉదయం అమ్మవారి ఆలయం నుంచి కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, స్వామివారిప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు ఎం. ఉమానాగేశ్వరశాస్త్రి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు పలువురు అర్చకస్వాములు, వేదపండితులు సంప్రదాయ బద్ధంగా నూతన పట్టువస్త్రాలు, పసుపుకుంకుమలు, గాజులు, ఫలపుష్పాలు, నివేదన మొదలైనవాటితో అంకాళమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. తరువాత అంకాళమ్మ అమ్మవారికి విశేషంగా పూజాదికాలు జరిపి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముందుగా సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు మొదలైనవి నిరోధించబడాలని, రోగకారక పరిస్థితులు రాకుండా ఉండాలని, జనులందరికి ఆయురారోగ్యాలు చేకూరాని, జనులందరికీ సుఖసంతోషాలు కలగాలని, అందరికీ ఆయురారోగ్యాలు చేకూరాని ఈ సంకల్పములో చెప్పబడింది. తరువాత అంకాళమ్మ అమ్మవారికి విశేషపూజాదికాలతో బోనం సమర్పించబడింది.

## శాకంభరీ ఉత్సవానికి ఏర్పాట్లు




మనగళం శ్రీశైలం : ఆషాఢపౌర్ణమిని పురస్కరించుకొని రేపు (10.07.2025) నిర్వహించనున్న శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి శాకంభరీ ఉత్సవానికి తగు ఏర్పాట్లన్నీ చేయబడుతున్నాయి. ఇందుకోసం అవసరమైన సుమారు 3,000 కేజీలకు పైగా వివిధ రకాల కూరగాయలు, సుమారు 100 గుమ్మడికాయలు, 2000లకు పైగా నిమ్మకాయలు, వివిధ రకాల 600 ఆకు కూరల కట్టలు వివిధ రకాల ఫలాలను తెప్పించడం జరిగింది. వంగ, బెండ, దొండ, కాకర, చిక్కుడు, గోరుచిక్కుడు, మునగ, సొర, బీర, గుమ్మడి, బంగాళదుంప, కందదుంప, క్యాప్సికమ్ (బెంగుళూరు మిరప), క్యాబేజీ, బీన్స్, క్యారెట్, అరటి మొదలైన వివిధ రకాల కూరగాయలు, తోటకూర, పాలకూర, మెంతికూర, చుక్కకూర మొదలైన పలురకాల ఆకుకూరలు, పుదీన, కరివేపాకు, కొత్తిమీర లాంటి సుగంధ పత్రాలు, కమల, బత్తాయి, ద్రాక్ష, ఆపిల్, అరటి, ఫైనాపిల్ మొదలైన పలురకాల ఫలాలు, నిమ్మకాయలు, బాదంకాయలు మొదలైన వాటిని ఈఉత్సవానికై తెప్పించడం జరిగింది. అదే విధంగా ఈ ఉత్సవంలో భాగంగానే రేపటి రోజున శ్రీ భ్రమరాంబాదేవి వారికి విశేషపూజలు జరిపించబడతాయి. ఈ ఉత్సవంలో శ్రీఅమ్మవారి మూలమూర్తిని వివిధ రకాల కూరగాయలతోనూ, ఆకుకూరలతోనూ మరియు పలు రకాల ఫలాలతో విశేషంగా అలంకరించడం జరుగుతుంది. అదేవిధంగా అమ్మవారికి విశేషపూజలు జరిపించబడుతాయి. ఇంకా అమ్మవారి ఆలయప్రాంగణాన్ని కూడా పలు రకాల ఆకుకూరలు, కూరగాయలతో అలంకరించడం జరుగుతుంది. ఈ ఉత్సవంలో భాగంగానే శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తికి, ఆలయప్రాంగణంలోని రాజరాజేశ్వరిదేవికి, గ్రామదేవత అంకాళమ్మకు ప్రత్యేకపూజలు విశేషంగా శాకాలంకరణ చేయబడుతుంది. ఈ విధంగా అమ్మవారిని శాకాలతో అర్చించడం వలన అతివృష్టి, అనావృష్టి నివారించబడి, సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగాపండుతాయని, కరువుకాటకాలు నివారించ బడతాయిని పురాణాలు చెబుతున్నాయి. కాగా పూర్వం హిరణ్యాక్షుని వంశానికి చెందిన దుర్గముడు అనే రాక్షసుడు తన తపశ్శక్తితో వేదాలను అంతర్ధానం చేశాడు. దాంతో యజ్ఞయాగాదులు నిలిచిపోయాయి. ఈ కారణంగా కరువుకాటకాలతో తీవ్రక్షామం ఏర్పడింది. అప్పుడు మహర్షులందరూ ఆదిపరాశక్తిని గురించి తపస్సు చేశారు. ఆ తపస్సుకు పరాశక్తి ప్రసన్నురాలై లోకరక్షణకోసం దుర్గముడిని సంహరించి, వేదాలను రక్షించి వైదిక కర్మలను పునరుద్ధరింపజేసింది. ఈ సందర్భంలోనే జగన్మాత తన నుండి వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు ఫలాలు మొదలైన శాకాలను సృష్టించి, క్షామాన్ని నివారించింది. ఆ విధంగా అవతరించిన ఆ పరాశక్తి స్వరూపమే శాకంభరీదేవి. ఈ కారణంగానే ఆషాఢ పౌర్ణమిరోజున అమ్మవారిని శాకాలతో అలంకరించి అర్చించే సంప్రదాయం ఏర్పడింది.

## రేపు శ్రీశైల గిరిప్రదక్షిణ



మనగళం శ్రీశైలం : పౌర్ణమి సందర్భంగా రేపు (10.07.2025) శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని దేవస్థానం సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తోంది. రేపు సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది. ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, గంగాసదనం మీదుగా బయలువీరభద్రస్వామి ఆలయం వద్దకు చేరుకుంటుంది. బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయరహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్దిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (08.07.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలు వీరభద్ర స్వామి వారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలు వీరభద్ర స్వామి వారు శివ భక్త గణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైల క్షేత్ర పాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## నందీశ్వరస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : ఈ రోజు ( 08.07.2025) త్రయోదశి సందర్భంగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 18 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర నుండి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అన్న ప్రసాదానికి భారీ వివరాలు



మనగళం శ్రీశైలం : ఈ రోజు (09.07.2025) దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,00,500/-లను శ్రీ బి. త్రిపుర, హైదరాబాద్ వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు ( 08.07.2025) శ్రీరామదాసు భజనమండలి, రంగారెడ్డి వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శరణుగణేశ, గణపయ్య నీ రూపం, శ్రీశైలవాస మల్లికార్జున, లింగాష్టకం, శ్రీశైలం శివమయం, శివశివ శంకరా, శంభో హరహర మహాదేవ, లింగాష్టకం, శ్రీశైలవాస, పార్వతీనాథుడా, శ్రీగిరిమల్లయ్య మొదలైన పలు భక్తిగీతాలను, భజన కీర్తనలను రవి, అనిల్, మణికుమార్, సునీత, రాణి, అరుణ తదితరులు ఆలపించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ 580 పరిరక్షణలో భాగంగా %వ% నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు ( 08.07.2025) శ్రీరామదాసు భజనమండలి, రంగారెడ్డి వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శరణుగణేశ, గణపయ్య నీ రూపం, శ్రీశైలవాస మల్లికార్జున, లింగాష్టకం, శ్రీశైలం శివమయం, శివశివ శంకరా, శంభో హరహర మహాదేవ, లింగాష్టకం, శ్రీశైలవాస, పార్వతీనాథుడా, శ్రీగిరిమల్లయ్య మొదలైన పలు భక్తిగీతాలను, భజన కీర్తనలను రవి, అనిల్, మణికుమార్, సునీత, రాణి, అరుణ తదితరులు ఆలపించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ 580 పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

ఏం ఒరగబెట్టారని శాంతి బహుమతి?

ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్‌కు శ్వేతసౌధంలో విందు ఇవ్వడం, అనంతరం పాకిస్తాన్ ప్రభుత్వం నుండి అధికారికంగా ట్రంప్‌కి నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని సిఫార్సు చేయడం. ఇది జరిగి ఇరవై నాలుగు గంటలు గడవకముందే చంచల మనస్తత్వం, దూకుడు స్వభావం కలిగిన ట్రంప్ ఇరాన్ లోని మూడు అణ్వస్త్ర స్థావరాలపై (నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్) గత నెల (22-జూన్, -2025) మొదటిసారిగా తయారుచేసి పెట్టుకున్న బంకర్ బ్లస్టర్ బాంబులను ప్రయోగించి ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధంలోకి తన ప్రమేయం లేకున్నా సినిమాలలో తళుక్కున మెరిసే అతిథి పాత్రవలే వచ్చి ఇరాన్‌లో విధ్యంస రచన చేసి ప్రపంచ రాజకీయాలలో ఓ చెడు ముద్రను వేసుకున్నాడు. దీని ఫలితం బహుశా ఇజ్రాయెల్ పాలకులు గాని, దానికి వంతపాడే అమెరికా అధికార గణం కూడా ఇరాన్‌ను తక్కువ అంచనా వేయడమే. గత ఇరవై ఒక్క నెలలుగా ఇజ్రాయెల్ గాజాలో ఎంతటి నరమేధం సృష్టిస్తుందో ప్రపంచం మొత్తం రెండు కళ్ళు వెడల్పు చేసుకోని చూస్తూనే ఉంది. పాలస్తీనలో ఇప్పటి వరకు (18 జూన్, %-% 2025 నాటికి) 57,800 మంది చనిపోయారని నివేదికలు తెలియజేస్తున్నాయి. వీరిలో అత్యధికంగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు వీరెవరు ఇజ్రాయెల్ పైకి యుద్ధానికి నేరుగా వెళ్ళినవారు కాదు. అలా అని ఈ ఇరవై ఒక్క నెలల యుద్ధకాలంలో హమాస్ పూర్తిగా తుడిచిపెట్టుకనిపోయిందా అంటే సమాధానం లేని ప్రశ్న. అంటే ఇజ్రాయెల్ హమాస్‌పై యుద్ధం ప్రకటించి ఏం సాధించింది? గాజా ప్రాంతం మొత్తాన్ని నేలమట్టం చేసింది. అక్కడి ప్రజల జీవితాల్ని ఛిన్నాభిన్నం చేసింది. ఇది చాలదన్నట్లుగా ఇరాన్‌పైకి ఆలోచన వచ్చిందే తడువుగా (13 జూన్, 2025 న) దాడికి ఆదేశాలివ్వడం నేతన్యాహు చేసిన రెండో అవివేకపు ఆలోచన. ఇరాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే త్వరగా లొంగిపోతుంది. అక్కడి పాలకులతో కాళ్ళబేరానికి రప్పించి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక చట్టం (ఎన్‌పిటి) మీద సంతకం చేయించుకోవాలని చూశారు. కానీ వారు అనుకున్నట్లుగా జరుగలేదు. ఫలితంగా రెండు వైపుల పది రోజుల పాటు (23 -జూన్, -2025 వరకు) జరిగిన యుద్ధంలో ఇరాన్ వైపు సుమారు ఎనిమిది వందల మంది, ఇజ్రాయెల్ వైపు వందమంది పౌరులు మరణించినట్లు సమాచారం. ఇక భౌతికంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడం చాలా కష్టమైన అంశం. గతంలో ఇజ్రాయెల్ అరబ్ దేశాలతో జరిగిన యుద్ధంలో (1967) కేవలం వారం రోజుల్లోనే గెలిచింది. మళ్ళీ ఇరాన్‌పై అలాగే గెలుస్తామని అనుకోవడం ఇజ్రాయెల్ చేసిన అతి పెద్ద పొరపాటు. ఈ పది రోజుల యుద్ధంలో ఇజ్రాయెల్ రక్షణ కవచం (ఐరన్ డోమ్) ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ మిసైళ్ళ ముందు తలొంచాల్సి వచ్చింది.

ఫలితంగా ఈ 77 సంవత్సరాల కాలంలో ఇజ్రాయెల్‌కు జరిగిన నష్టం ఇరాన్‌తో ఈ పది రోజుల యుద్ధంలో జరిగింది. ఇజ్రాయిల్ ప్రధాని నేతన్యాహు అమెరికాను ముగ్గులోకి దించి ఇరాన్‌లోని అణ్వస్త్ర స్థావరాలను ధ్వంసంచేసి సంతృప్తి పడొచ్చు. కానీ దాడికి ముందే (22- జూన్, 2025) ఆయా అణ్వస్త్ర స్థావరాలనునుండి శుద్ధి చేసిన యురేనియంను ఇరాన్ తరలించిందన్నది ఓ వార్త కథనం. వెరసి అదే జరిగినా ఇరాన్ అంతర్జాతీయంగా ఈ యుద్ధం ద్వారా ప్రపంచానికి ఓ గట్టి హెచ్చరికను ఇవ్వగల్గింది. ఇరాన్ జోలికి ఎవరు వచ్చినా అంత తేలిగ్గా వదిలి పెట్టం అనేది ఆ హెచ్చరిక సారాంశం. ఈ అంశంలో ట్రంప్ మళ్ళీ ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కురుర్చింది తానేనని చెప్పి అంతర్జాతీయ మీడియాకు ఓ వార్త సాధనంగా మారగలరు కూడా. ఆపరేషన్ సిందూర్ విషయంలో కూడా అనవసరంగా తలదూర్చి తానే రెండు అణ్వస్త్ర దేశాల మధ్య కాల్పుల విరమణ కుదిర్చానని పదేపదే లీకులు ఇచ్చి మన నాయకత్వాన్ని ఇరకాటంలోకి నెట్టేసే ప్రయత్నం చేయడం గమనార్హం. మరి ఇప్పుడు పాకిస్తాన్ అధికార గణం మళ్ళీ ట్రంప్‌ను నెత్తిన పెట్టుకొని నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని మళ్ళీ సిఫార్సు చేస్తుందేమో చూడాలి. ఇది చాలదన్నట్లుగా డోనాల్డ్ ట్రంప్ పేరును తన మిత్ర బృందంతో పాటుగా అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు బడ్డి కార్టర్ నార్వేలోని నోబెల్ కమిటీకి లేఖ పంపించడం గమనార్హం. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో తన హయాం లో ఎలాంటి యుద్ధాలు, యుద్ధ వాతావరణం ఉండదని చెప్పి వ్యూహాత్మకంగానే ఇజ్రాయెల్‌తో పాలస్తీనాలోని హమాస్ తిరుగుబాటుదారుల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ప్రకటింపచేసి, ఎన్నికలు పూర్తి అయిన మరుక్షణం నుండే తిరిగి గాజాలో ఇజ్రాయెల్ సైన్యం మారణహోమం సృష్టించడం ప్రారంభించింది. అక్కడ 24 గంటల్లో చిన్న పిల్లలకు ఆహారం దొరకకపోతే సుమారు పద్నాలుగు వేలకు పైగా చిన్న పిల్లలు చనిపోతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ, గాజాలో సహాయ చర్యల్లో పాల్గొంటున్న స్వచ్ఛంద సంఘాలు చెప్పినా వినకుండా నేటికి కూడా ప్రతిరోజు సుమరుగా 60 మందికి పైగా సైన్యం జరుపుతున్న దాడిలో చనిపోతూనే ఉన్నారు.

మరి ఇవన్నీ అమెరికా అధ్యక్షుడికి తెలియకుండా జరుగుతున్నట్లేనా? దీనికి తక్షణం పెద్దన్నగా ఇజ్రాయెల్‌ను ఒప్పించి శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించి గాజా/ పాలస్తీనా పునర్నిర్మాణం దిశగా అడుగులు వేయాలి. అలాగే ఐక్యరాజ్య సమితి (యుఎన్‌ఒ) 1948లో చేసిన ఇజ్రాయెల్ ఏర్పాటుతో పాలస్తీనాకు కేటాయించిన భూభాగాన్ని అగ్రరాజ్యం (అమెరికా) ఇజ్రాయెల్, యురోపియన్ యూనియన్ దేశాలు పాలస్తీనా ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చొరవ తీసుకొని ముందడుగు వేయాలి. తద్వారా పశ్చిమాసియాలో నిత్యం రగిలే రాచపుండు మాదిరిగా ఉన్న పాలస్తీనా సమస్యకు శాశ్వతంగా తెరపడుతుంది. ఇక రెండవది ఒక వైపు నాటోసభ్య దేశాలు, అలాగే యురోపియన్ యూనియన్ దేశాలతో ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ అగ్రరాజ్యం పరోక్షంగా ఉక్రెయిన్ %-% రష్యా మధ్య యుద్ధాన్ని ప్రోత్సహిస్తూ వుంది.గత రెండున్నర సంవత్సరాలుగా రెండు దేశాల మధ్య యుద్ధం జరగడానికి పరోక్ష కారణం అగ్రరాజ్యమే. దీనినంతటినీ ప్రపంచం గమనిస్తూనే ఉంది. ఈ యుద్ధాన్ని కూడా వెంటనే విరమించేలా డొనాల్డ్ ట్రంప్ క్రియాశీలక పాత్ర పోషించాలి. అలాగే తక్షణమే ఉక్రెయిన్ దేశానికి నాటో సభ్యదేశాలతోపాటు అమెరికా కూడా ఆయుధాల సరఫరా నిలిపివేస్తే యుద్ధం నిలిచిపోతుంది. ఈ విషయంలో కూడా అగ్రరాజ్య అధ్యక్షుడిగా ట్రంప్ చొరవ తీసుకొని ఆయుధాల సరఫరా నిలిపివేయాలి. మూడవ అంశం అగ్రరాజ్యానికి (అమెరికా) ఉగ్రవాద నిర్మూలనే పెద్ద ఎజెండా అయినప్పుడు మన దేశంతో స్నేహం, పొరుగుదేశం (పాకిస్తాన్)తో ఒప్పందాలు ఇలాంటి ద్వంద్వ నీతిని అగ్రరాజ్యం అవలంబించడం మొదటి నుండి వస్తున్నదే. ఇది యావత్ ప్రపంచంలోని మేధావులను తొలుస్తున్న ప్రశ్న. అలాగే ఇజ్రాయెల్ యెమెన్ దేశంతోనూ, సిరియాలోను చేస్తున్న దాడులు వెంటనే ఆపేలా చర్యలు తీసుకోవాలి. ఇవన్నీ అగ్రరాజ్య అధ్యక్షుడిగా ప్రపంచ పెద్దన్నగా పిలువబడే డొనాల్డ్ ట్రంప్ చేయగలడా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న! ఏదీఏమైనా ట్రంప్‌ను ఏరికోరి తెచ్చుకున్న అమెరికా ప్రజలకు మిగిలిన మూడున్నర సంవత్సరాలు అమెరిక సమాజానికి, ప్రపంచానికి ఎలాంటి సందేశం ఇస్తాడో చూడాలి. మొత్తానికి డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వడం అనేది ఈ శతాబ్దాపు జోక్ మాత్రమే!

# మీ ఇంట్లో మహిళలు లేరా, ఏంటా మాటలు




- మహిళలు సంకరజాతి అనేందుకు మీకు నోరేలా వచ్చింది
- మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం కోసం ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్తాం
- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

మనగళం, హైదరాబాద్ :అన్నమయ్య కీర్తనలు, మొల్ల తెలుగులో రచించిన రామాయణం, విశ్వనాథ సత్యనారాయణ ఇలా ఎంతో మంది రచయితలు, కవులు ఇక్కడి పుణ్య భూమిలో ఉంటూ తెలుగు భాషను ముందుకు తీసుకెళ్లారు. తెలుగు భాష ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహానుభావులు ఉన్నారు. అంత చక్కటి తెలుగు భాషను వైసీపీ నాయకులు బూతులతో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం భాధేస్తోందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం హైదరాబాద్ ఎన్ టి ఆర్ ట్రస్ట్ భవనంలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణా రెడ్డి ఇక్కడే చదివారు, ఈ స్కూల్ స్టూడెంటే, మహిళలను పిచాసులు, సంకరజాతి అని అంటారు. మా జాతి సంకరజాతి అయితే మీ మహిళలు, మీ కుటుంబ మహిళలు ఏ జాతి మహిళలు అని బైరెడ్డి శబరి ప్రశ్నించారు. అమరావతి మహిళలు అందరూ వేశ్యలు అంటారు, ఇదే మాట మీ చెల్లిని, తల్లినీ అంటే ఊరుకుంటారా, తిరుపతి, కడపలో పిహెచ్ ఈ లు చేశాం అంటారు. శాంతియుతంగా నిరసన చేసే మహిళలపై బీరుబాటిళ్లతో దాడి చేస్తారు, ఇదా రాజకీయం అంటే మీరు మహిళలను కించపరిచే రాజకీయాలు చేయాలని అనుకుంటే మీకు మూడినట్టేనని వైసీపీ నాయకులకు బైరెడ్డి శబరి హెచ్చరించారు. తల్లికి, చెల్లికి గౌరవం ఇవ్వని ఆనాటి సీఎం వై ఎస్ జగన్ ఇప్పుడు మాత్రం మహిళలను గౌరవిస్తారని, మన రాష్ట్రంలో మేము మహిళలం కాదు, కేవలం వై ఎస్ భారతీ మహిళా అనుకుంటున్నారేమో అని ఆమె అన్నారు. వైసీపీలో ఉన్నవారు కొందరు వై ఎస్ షర్మిల గురించి నోరు పారెసుకున్నా స్పందన ఉండదు, ఏదో జాతి, ఏదో నీతి, నీతిలేని జాతిలేని మనిషి చీర కట్టుకున్న మగాడు అని ఎవడో వైసీపీ కార్యకర్త షర్మిల గురించి మాట్లాడుతుంటే ఏ అన్నకైనా నరికేయాలి అనే కోపం వస్తుంది. తల్లి గురించి కూడా మాట్లాడినా కానీ జగన్ ఏమి మాట్లాడలేదు. స్పందించలేదు. ఇన్ని జరుగుతున్నా, మాట్లాడుతున్నా ఆ స్కూల్ ప్రిన్సిపాల్, గురుగారు ఎందుకు, ఏమీ మాట్లాడడం లేదని ఆమె నిలదీశారు. ఈనాడు తెలుగుదేశం పార్టీలో మహిళలపై ఎవరు సోసియల్ మీడియాలో చిన్న పోస్ట్ పెట్టినా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని, అది టీడీపీ గొప్పదనం, టీడీపీ మహిళలకు పెద్ద పీఠ వేస్తున్నారని, ఆనాడే దివంగత ఎస్ టి ఆర్, నేటి సీఎం చంద్రబాబు మహిళలను గౌరవిస్తు ఆస్తిలో సమాన వాటా, స్థానిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ కల్పించి భరోసా ఇచ్చారని, మహిళలపై అఘాత్యాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే సీఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మహిళలపై దాడులు చేసిన, కించపరిచే విధంగా మాట్లాడినా చర్యలు తప్పవని, మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లుతామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు.

# 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి..



మన గళం అవుకు : 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఏఐటీయుసి అవుకు మండల అధ్యక్షులు నాగాంజనేయులు బుధవారం అన్నారు. ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలోని ఏఐటీయూసీ నాయకులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి సెంటర్ మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా అరవింద్ సెక్రటరీ శివ బాలకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు మేము చేస్తున్న సార్వత్రిక కార్మిక ఉద్యోగ సంఘాల సమ్మె ఉద్దేశం కార్మికులకు నష్టం కలగజేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను కాపాడాలని ,10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని , పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని, సమగ్ర చట్టం తేవాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ,ఉద్యోగుల పని భారాన్ని తగ్గించాలని, 2019 తర్వాత వచ్చిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, తదితర డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ర్యాలీలో ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు, కిట్టు, చిన్నమ్మ, నరసింహులు ,పుల్లయ్య, కిషోర్ ,రమేష్, ఆటో కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూలు ఆయాలు పాల్గొన్నారు.

# వెంగళంపల్లి గ్రామ దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి





మన గళండోన్ వెంగళంపల్లి గ్రామ దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు గంధం శ్రీనివాసులు మాదిగ అన్నారు.డిఎస్పీ శ్రీనివాసులు కు బాదితులు పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గంధం శ్రీనివాసులు మాదిగ మాట్లాడుతూ ప్యాపిలి మండల పరిధిలోని వెంగళపల్లి గ్రామంలో లో 7వ తేదీ పీర్ల పండుగ సందర్భంగా దళితులైన రాజేష్, బండి మహేష్, బండి మనోజ్ ,బండి ఆదిలక్ష్మి, లపై కత్తులతో దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేశారని. కులం పేరుతో నీచంగా దూషించి దుర్భాషలాడిన గొల్ల సాయి చరణ్, గొల్ల ధనుంజయ గొల్ల రామాంజనేయులు, గొల్ల రమేష్ లను ఎస్సీ ఎస్టీ ఆక్ట్ కింద అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు.డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బండి రాజేష్ మరియు బండి మహేష్ లకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆర్సి మద్దిలేటి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు రాముడు మాదిగ బాల రంగన్న మాదిగ రంగన్న మాదిగ బాలు మాదిగ ఆదినారాయణ కిష్టన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డోన్ లో వక్ఫ్ బోర్డు బిల్లు గురించి కరపత్రాలు పంపిణి చేసిన..... బీజేపీ నాయకులు

- వక్ఫ్ బోర్డు బిల్లు అంటే ఏమిటి? - ఏ సవరణలను ప్రతిపాదించారు?




భారతదేశంలో వక్ఫ్ బోర్డులు అనేవి ఇస్లామిక్ చట్టం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు అంకితం చేయబడిన ఆస్తుల నిర్వహణకు బాధ్యత వహించే చట్టబద్ధమైన సంస్థలు. అవి వక్ఫ్ ఆస్తుల నిర్వహణను పర్యవేక్షిస్తాయి, సమాజ సంక్షేమం కోసం వాటి సరైన వినియోగాన్ని నిర్ధారిస్తాయి. ఈ బోర్డులు భారతదేశంలోని అతిపెద్ద భూ యజమానులలో ఒకటి, దేశవ్యాప్తంగా అనేక ఆస్తులను నియంత్రిస్తాయి. వక్ఫ్ ఆస్తుల నిర్వహణను సంస్కరించే లక్ష్యంతో, వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024, ఆగస్టు 8, 2024న భారత లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది. వక్ఫ్ అంటే ఇస్లామిక్ చట్టానికి అనుగుణంగా మతపరమైన, ధార్మిక లేదా పవిత్ర ప్రయోజనాల కోసం అంకితం చేయబడిన ఆస్తులు. ఈ బిల్లు ముస్సల్మాన్ వక్ఫ్ చట్టం, 1923 ను రద్దు చేయడానికి మరియు వక్ఫ్ చట్టం, 1995 ను సవరించడానికి ప్రయత్నిస్తుంది, దీనికి యునైటెడ్ వక్ఫ్ నిర్వహణ, సాధికారత, సామర్థ్యం మరియు అభివృద్ధి చట్టం (%ఖఔవీజుజుణూ%) 1995 గా పేరు మార్చారు. బిల్లులో ప్రతిపాదించబడిన కీలక సవరణలలో వక్ఫ్ ఆస్తుల ఏర్పాటు ఉన్నాయి, ఇక్కడ కనీసం ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరిస్తున్న వ్యక్తులు మాత్రమే వక్ఫ్‌ను ప్రకటించగలరు.

వక్ఫ్ బోర్డు బిల్లు అంటే ఏమిటి?

వక్ఫ్ బోర్డు బిల్లు, అధికారికంగా వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024 అని పిలుస్తారు, ఇది భారతదేశంలోని వక్ఫ్ ఆస్తుల నిర్వహణను నియంత్రించే 1995 వక్ఫ్ చట్టాన్ని సవరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆగస్టు 8, 2024న లోక్‌సభలో ప్రవేశపెట్టబడిన ఈ బిల్లు, వక్ఫ్ పరిపాలనలో జవాబుదారీతనం మరియు పారదర్శకతను పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది, అదే సమయంలో ప్రస్తుత చట్రంలో గణనీయమైన మార్పులను చేస్తుంది. ముస్లిం వర్గాలలోని వెనుకబడిన తరగతులు మరియు ఇతర వర్గాల సాధికారత : మెరుగైన వక్ఫ్ పాలన మరియు నిర్ణయం తీసుకోవడం కోసం వివిధ ముస్లిం వర్గాల ప్రాతినిధ్యంతో వక్ఫ్ బోర్డును మరింత కలుపుకొని పోవడం ఈ బిల్లు లక్ష్యం- రాష్ట్ర/కేంద్ర పాలిత వక్ఫ్ బోర్డులలో క్రియాత్మకమైన ఔకాఫ్ ఉంటే, బోహ్రా మరియు అఘాఖానీ వర్గాల నుండి ఒక్కొక్క సభ్యుడిని చేర్చాలని బిల్లు నిర్దేశిస్తుంది . అలాగే, బోర్డులో షియా మరియు సున్నీ సభ్యులతో పాటు వెనుకబడిన తరగతులకు చెందిన ముస్లింల ప్రాతినిధ్యం ఉంటుంది. మునిసిపాలిటీలు లేదా పంచాయతీల నుండి ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఎన్నికైన సభ్యులను చేర్చడం, వక్ఫ్ వ్యవహారాలలో స్థానిక పాలనను బలోపేతం చేయడం.

బోర్డులో ఎక్స్-అఫిషియో సభ్యులు మినహా ఇద్దరు ముస్లిమేతర సభ్యులు ఉంటారు.

ముగింపు:

వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 వక్ఫ్ పరిపాలన కోసం లౌకిక, పారదర్శక మరియు జవాబుదారీ వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది . వక్ఫ్ ఆస్తులు మతపరమైన మరియు దాతృత్వ ప్రయోజనాలకు ఉపయోగపడుతుండగా , వాటి నిర్వహణలో నిర్మాణాత్మక పాలన అవసరమయ్యే చట్టపరమైన, ఆర్థిక మరియు పరిపాలనా బాధ్యతలు ఉంటాయి. వక్ఫ్ బోర్డులు మరియు సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ పాత్ర మతపరమైనది కాదు , నియంత్రణాత్మకమైనది , చట్టపరమైన సమ్మతిని నిర్ధారించడం మరియు ప్రజా ప్రయోజనాలను కాపాడటం. తనిఖీలు మరియు సమతుల్యతలను ప్రవేశపెట్టడం, వాటాదారులను శక్తివంతం చేయడం మరియు పాలనను మెరుగుపరచడం ద్వారా , బిల్లు భారతదేశంలో వక్ఫ్ పరిపాలన కోసం ప్రగతిశీల మరియు న్యాయమైన చట్రాన్ని నిర్దేశిస్తుంది. అని తెలుపుతూ డోన్ పాతబస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు, గాంధీ సర్కిల్ వద్ద బీజేపీ నాయకులు కర పత్రాలు పంపిణి చేశారు,ఈ కార్యక్రమం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య, రాజపుత్ కమలేష్, ఓబీసీ నాయకులు నాగార్జున, కోడి అశోక్ కుమార్, ముదిరాజ్ లక్ష్మణ్, హరినాయుడు,సోషల్ మీడియా ఆరబోలు వీరేష్, పోలా వెంకటేశ్వర్లు, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రసన్నకుమార్ రెడ్డి పై జగన్ చర్యలు తీసుకోకపోవడం మహిళలను అవమానించడమే

**– ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్**

మన గళండోన్ మహిళలను గౌరవించడం సామాజిక సభ్యత, సంస్కారం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు అన్నారు. మహిళలను ఆడబిడ్డలుగా భావించే సంస్కృతి మనది. గౌరవప్రదంగా జీవించే హక్కు పౌరులందరికీ మన రాజ్యాంగం కల్పించిందని. కానీ వైసీపీ నేతలు హేయమైన వ్యాఖ్యలతో, అసభ్య పదజాలంతో మహిళలను రోజుకో విధంగా అవమానిస్తున్నారు. మహిళలు పిశాచులు, సంకరజాతి అని సజ్జల రామకృష్ణారెడ్డి... రాష్ట్రంలోని మహిళలు వేశ్యలంటూ వైసీపీ ఉగ్రవాదులు నిస్సిగ్గుగా, అత్యంత అవమానకరంగా మాట్లాడుతున్న జగన్ రెడ్డి స్పందించకుండా ప్రోత్సహిస్తున్నారని. ఇప్పుడు సొంత పార్టీ నేతలతో మహిళా ఎమ్మెల్యేపై విష ప్రచారానికి తెరలేపారు అన్నారు. మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారి పై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట అని అన్నారు. మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అశ్లీల పదజాలాన్ని ఖండించడానికి కూడా జగన్ రెడ్డి ముందుకు రాకపోవడం

మహిళలను అవమానించడమే. ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. రాజకీయాల్లోకి మహిళలను లాగే సంస్కృతి వైసీపీతోనే మొదలైందని, ప్రజలు ఛీత్కరించుకున్నా ఇంకా ఇప్పటికీ కొనసాగిస్తోందని. అసెంబ్లీ సాక్షిగా సీఎం చంద్రబాబు నాయుడు గారి సతీమణిపై వైసీపీ ఎమ్మెల్యేలు అత్యంత జుగుప్సాకర వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఫలితంగా 11 సీట్లకే వైసిపి పార్టీ పరిమితమైందని. పబ్లిక్ లో మహిళలపై నీచంగా వ్యాఖ్యలు చేసిన నేతలపై వైసీపీ పార్టీ ఏనాడూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.. పైగా ప్రశ్నించిన వారిపైనే అక్రమ కేసులు పెట్టించారని అన్నారు. జగన్ రెడ్డి అండతోనే ప్రసన్నకుమార్ రెడ్డి లాంటి వ్యక్తులు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు.కూటమి ప్రభుత్వంలో ఇటువంటి క్రూర మృగాలపై కఠిన చర్యలు తీసుకుంటుందని. వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జగన్ రెడ్డి బేషరతుగా మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. మహిళాలోకాన్ని కించపరిచే వారిని



ఎట్టి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం సహించేదని ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు.

# పత్తి పొలం చుట్టూ కంచ పంటగా జొన్న సాగు చేయాలి



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండల పరిధిలోని ముడుమలగుర్తి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఏఓ రవి ప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా పత్తి, కంది ,సద్ద ,కొర్ర, పంటలను సాగు చేయడం జరిగిందని,40 రోజులు దాటిన పత్తి, కంది ,పంటలలో రసాయనిక ఎరువులు వాడకుండా రసాయనిక ఎరువులు స్ప్రే చేసుకునేవి ఉన్నందున వాటిని వినియోగించుకోవాల్సిందిగా రైతులకి తెలియజేశారు. ఉదాహరణకు నానో డిఏపి ,నానో యూరియా. పత్తిలో జీడ, రసం పీల్చే పురుగును, పచ్చపురుగుని నివారించుకోవడానికి నీమాస్త్రం, అగ్నిస్త్రం, తయారు చేసుకొని ఆవు పేడ ,ఆవు ,మూత్రంతో వాడుకోవాల్సిందిగా రైతులకు వెల్లడించారు కందిలో అంతర్ పంటగా సద్ద, కొర్ర ,లాంటి పంటలను ఇప్పుడు కూడా సాగు చేసుకోవచ్చని గ్రామంలోని రైతులకు తెలియజేశారు. పత్తిలో పొలం చుట్టూ కంచ పంటగా జొన్నని సాగు చేయాలని కందిలో అక్కడక్కడ అలసంద, పెసలు ,అనుములు, లాంటివి అంతర్ పంటలను సాగు చేయవలసిందిగా రైతులకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రదీప్ కుమార్ రెడ్డి, లక్ష్మన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పొలం నాది కాదని నిరూపిస్తే...పొలం నుంచి స్వచ్ఛందంగా వెళ్లిపోతా



**– 110 సర్వే నంబర్ నీ పొలం అని రుజువు చేస్తావా**
**– డాక్టర్ మధుసూదన రావు, బొగ్గరపు నాగరాజులు 420 మోసగాళ్ళు**
**– చీటింగ్ చేయకపోతే వేల కోట్లు ఆస్తులు ఎక్కడివి.**
**– నా స్థలం జోలికి వస్తే ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తా**
**– మా పూర్వీకులనుంచి నీవు కొనుగోలు చేసినట్టు నిరూపించగలవా.**

మనగళం, నంద్యాల పట్టణ శివారులోని రైతునగర్ లోని 110 సర్వే నంబర్లో పొలం నాదికాధని నిరూపిస్తే పొలం నుంచి శాశ్వితంగా వెళ్లిపోతానని కత్తి శ్రావణి రెడ్డి ఛాలెంజ్ విసిరారు. రైతునగర్లోని 110 సర్వే నంబర్లోని పొలంలో కత్తి శ్రావణి మీడియా సమావేశంలో డాక్టర్ మధుసూదనరావు కు ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం నాపై ఒక పత్రికలో కత్తి శ్రావణి 30 కోట్ల విలువైన స్థలం కబ్జా చేసిందని, కోర్టులో కేసులు ఉన్నాయని,పరువు నష్టం దావాలు ఉన్నాయని, అక్రమంగా కబ్జా చేసి బోరు,సి.సి.కెమెరాలు ఏర్పాటుచేశారని నా పై వార్తలు వచ్చాయన్నారు. కత్తి శ్రావణి కి కబ్జా చేసే ధైర్యం లేదని,వాస్తవాలు చెప్పే ధైర్యం మాత్రమే ఉందన్నారు. గతంలో జరిగిన రెండు మీడియా సమావేశాల్లో ఈ భూమిపై వివరాలు ఉన్న డాక్యుమెంటు చూపించానన్నారు. ఈ స్థలంపై మా పూర్వీకులు 1956 నుంచి భూ హక్కు కల్గిన వారన్నారు. ఈ స్థలం కత్తి శ్రావణి ది కాదు నాది, నాదీ అని డాక్టర్ మధుసూదన రావు అంటున్నారని ఆయనది అయితే డాక్యుమెంట్స్ ఎందుకుచూపించ లేకపోతున్నారని ప్రశ్నించారు. డాక్టర్ మధుసూదన రావుకు మా పూర్వీకులు అమ్మినట్టు మీ వద్ద ఉన్న డాక్యుమెంట్స్ లో ఒక్క సంతకం ఉంటే చూపించాలని ఛాలెంజ్ విసిరారు. ఈసి లో సంతకాలు ఉంటే ఇక్కడనుంచి వెళ్ళిపోవడానికి సిద్ధం అన్నారు. డబ్బు, అంగబలం, పలుకుబడితో కేసులు వేస్తే బయటపడే రకం కాదన్నారు. న్యాయ పరంగా నా భూమిని ఎలా కాపాడుకోవాలో తెలుసన్నారు. మహిళ అని చూడకుండా భయభ్రాంతులకు గురిచేస్తే వెనకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు.నిజంగా నీ పొలం అయితే నేను వాచ్ మెన్,బోరు,సి.సి.కెమెరాలు ఏర్పాటుచేస్తుంటే ఎందుకు రాలేకపోతున్నావు చెప్పాలన్నారు. నిన్ను, నీ బావమరిది పేరు చెప్పుతేనే ప్రజలు భయపడుతున్నారని, మీ లాంటి 420 చిత్ర నుంచి నా పొలం కాపాడుకోవాలని నా పొలం చుట్టూ కంచె వేసుకున్నానని అన్నారు.వాస్తవానికి మీ దెబ్బకు చుట్టూ పక్కల పొలంవారు సైతం కంచె వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.సచివాలయం ఉద్యోగి గోవిందరెడ్డి పై కేసు పెట్టించిన ఘనత నీకే దక్కుతుందన్నారు. అసలుకు ఆయనను నువ్వు చూసావా,ఎక్కడ చూశావు,ఈ పొలంలో ఉన్నప్పుడు చూసావా అని ప్రశ్నించారు.20 మంది గూండాలు పొలంలో ఉన్నారని చెపుతున్నాయి సాక్ష్యం చూపిస్తారా అని ప్రశ్నించారు. 110 సర్వేలో ఆయనను చూసినట్టు అనవసరంగా నిందలు వేసి కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. కత్తి శ్రావణి కి ఏ అధికారులు సహాయం చేయకుండా సచివాలయ ఉద్యోగిపై కేసులు పెడితే ఎవరు రారని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ రోజు మీడియా సమావేశం పొలంలో పెడుతుంటే కొందరు మీడియా మిత్రులకు తెలిసిన వారితో ఫోన్లు చేయించే అక్కడికి వెళ్లవద్దని చెప్పడం నీ నీచ బుద్ధికి నిదర్శనం అన్నారు.వైసిపి ప్రభుత్వ హయంలో అధికారుల తో లాలూచీ పడి చీటింగ్ బుద్దులు ప్రదర్శనలు మానుకోవాలన్నారు. నీవు,నీ బావమరిది బొగ్గరపు నాగరాజు భూ కబ్జాల భాగోతం త్వరలో బయటపెడతా కాచుకో అని సవాలు విసిరారు.420 పనులు చేయకపోతే వేల కోట్ల ఆస్తులు ఎక్కడనుంచి వచ్చాయో చెప్పాలన్నారు.మా పూర్వీకులు 5 ఎకరాల 61 సెంట్ల భూమిని కత్తి వీరభద్రా రెడ్డి వారసులు కొన్నారని అన్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు ఇది నీ పొలము అంటున్నావు కదా నేను ఆళ్లగడ్డ నుంచి వచ్చాను, నీవు నంద్యాలలో ఉన్నావు కదా నీ వద్ద ఉన్న డాక్యుమెంట్స్ తీసుకొని రా మీడియా ముందే కూర్చొని ఎవరిది న్యాయం అని తేల్చుకుందాం వస్తావా,వచ్చే దమ్ము,ధైర్యం లేదా చెప్పండి అని పేర్కొన్నారు. నీవు ఇక్కడికి రాలేకపోతే చెప్పు నేను మీ ఆసుపత్రికి వస్తాను రెడీనా అన్నారు. మరో సారి నా స్థలం జోలికి వస్తె మీ ఆసుపత్రి వద్ద ధర్నా చేయడానికైనా సిద్ధం అన్నారు.మా కుటుంబీకులు నిజంగా నీకు అమ్మినట్టు నీవు రుజువు చేస్తే మీ అందరి కాళ్ళు పట్టుకొని తప్పు అయిందని ఒప్పుకొని తప్పుకుంటా దీనికి మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. ఇటీవల కర్నూలు కు చెందిన ఒక బిజెపి మైనార్టీ నాయకుడు ఫోన్ చేసి ఈ స్థలం డాక్టర్ నాకు అమ్మడం జరిగిందని చెప్పడంతో అమ్మే హక్కు ఆయనకు ఎక్కడిది అని చెప్పడంతో ఫోన్ కట్ చేశారన్నారు. సుబ్బారావు,హరి బాబు, ఓబులమ్మ దగ్గర దొంగతనం చేసి తెచ్చుకోలేదన్నారు. గుంటూరులో ఉండే గుంటుపల్లి హరిబాబు నంద్యాలకు వలసవచ్చారని స్మశానం స్థలం ఆ కుటుంబానికి ఎలా వచ్చిందో తెలుసన్నారు. ఆ వివరాలు సైతం బయట పెడతామన్నారు.స్మశానం అడ్డుపెట్టుకొని కబ్జా ముసుగును కప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు.సేల్ డీడ్ రద్దు చేసుకుంటే సరి లేకుంటే ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. నాకు నా పొలాన్ని ఎలా కాపాడుకోవాలో తెలుసన్నారు. మానసికంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే కోర్టుకు వెళ్లి మీరు చేస్తున్న కబ్జాలు, ఫోర్జరీలు, అక్రమాలు నిరూపిస్తా అన్నారు.వేల కోట్ల ఆస్తులు ఎక్కడనుంచి వచ్చాయో నిరూపిస్తానని అన్నారు.నీ భార్య పై 110 సర్వే నెంబర్ లో 1.53 సెంట్లు దొంగ డాక్యుమెంట్లు సృష్టించినా నీ భార్య పేరును మీడియా ముందు ఎప్పుడూ ప్రస్తావించలేదన్నారు. నీవు ఏమైనా మా నాన్నకు పుట్టావా, మా పూర్వీకులకు బందువా ఈ ఆస్తి నాది అని చెప్పడానికి సమాజంలో గౌరవంగా బ్రతుకు కబ్జాలు చేసి మహిళలను ఇబ్బందిపెట్టే మంచిగా ఉండు అని సలహా ఇచ్చారు.నిన్ను,నీ భార్యను, నీ కొడుకును దోషులుగా నిరూపించకపోతే నా పేరు కత్తి శ్రావణి రెడ్డే కాదన్నారు. అధికారులు,పోలీసులు,రాజకీయ నాయకులు,పెద్ద మనసులు, మీడియా ముందు కు ఇద్దరమూ వద్దాం స్థలం నీదా, నాదా అని డాక్యుమెంట్స్ తీసుకొని పెద్దల ముందు స్థలం ఎవరిదో నిరూపించుకుందాం వస్తావా అన్నారు. మా వారి వద్ద నుంచి స్థలం కొనుగోలు చేసినట్టు నిరూపిస్తే ఆ స్థలంలోకి అడుగుపెట్టను నా ఛాలెంజ్ కు సిద్ధమా అని సవాలు చేస్తూ న్యాయం చేయాలని కోరారు.

# తప్పుడు పత్రాలతో ప్లాటు కాజేసిన ఐదు మంది నిందితుల అరెస్టు



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో తప్పుడు పత్రాలు సృష్టించి ప్లాటు కాజేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారు లను కోడుమూరు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఏడు మంది వ్యాపార ముఠాగా ఏర్పడి ప్లాటును ఆక్రమించి, విక్రయించారు. కోడుమూరు సీఐ తబ్రేజ్ తెలిపిన వివరాల మేరకు కాకే లీలావతి భర్త నారాయణ అతని తమ్ముడు కాకే నాగరాజులు ఇద్దరు 1984వ సంవత్సరంలో కోడుమూరు గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 100 నందు ఐదు సెంట్లు ప్లాట్ అనుకొని కొని రిజిస్టర్ చేసుకున్నారని, అప్పటినుండి ఆ యొక్క ప్లాట్ వారి అధీనంలో ఉన్నదని కాలానుగుణంగా ఇద్దరు అనారోగ్యం కారణాల వల్ల చనిపోయిన తర్వాత ఈమధ్య కాలంలో వారి కుటుంబ సభ్యులు ఫ్లాటు వద్దకు వెళ్లి చూడగా అప్పుడే అక్కడ కొలిమి పని చేయుచున్న రామ గిడ్డయ్య మద్దిలేటి అనువారు ప్లాటు మేము కొన్నామని చెప్పగా అంతట వారు భయపడి కోడుమూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సదురు ఫిర్యాదు మేరకు ఎస్సై డివైస్ స్వామి కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా సదరు విచారణలో సోమేశ్, బోయ మధు, వర్కూర్ గిడ్డయ్య, విష్ణు అను నలుగురు ప్లాట్ వ్యాపారస్తులు ఆ యొక్క ప్లాటును కాజేయాలని ఉద్దేశంతో నారాయణ, నాగరాజుల స్థానంలో పెద్ద నేలటూరు గ్రామమునకు చెందిన నగేష్ అను అతని ద్వారా అదే గ్రామానికి చెందిన బోయ నాగరాజు మరియు గుడేకల్ గ్రామమునకు చెందిన ఎం నాగరాజు అని వారిని తీసుకుని వచ్చి వారు ఇద్దరూ కాకే నారాయణ, కాకే నాగరాజుల స్థానంలో కోడుమూరు సబ్ రిజిస్టర్ ఆఫీస్ కి వెళ్లి కార్యాలయ సిబ్బందితో కుమ్మక్కై ప్లాట్ ను రిజిస్టర్ చేసుకున్నారు ఆ ప్లాట్ ను వీరందరూ ముకుమ్మడిగా 18 లక్షల రూపాయలకు అమ్మి అందరూ ఆ యొక్క సొమ్మును సమానంగా పంచుకున్నారు. కోడుమూరు సి ఐ తబ్రేజ్ ఆధ్వర్యంలో, ఎస్ ఐ డి వై స్వామి పోలీస్ స్టేషన్ నందు ఐదుగురిని అరెస్టు అరెస్టు చేశారు మిగిలిన నాగరాజు, విష్ణు పరారీలో ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మనగళం, ఆలూరు : గత వైసీపీ పాలనకు కూటమి ప్రభుత్వం పాలన కు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండల కేంద్రంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తో కలిసి ఎంపీ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీ నాగరాజు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు వివరించారు. అంతకుముందు ఎస్బి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసి చూపించిందన్నారు. ఇక ఈ నాలుగేళ్లలో ఆలూరులో వేదవతి ప్రాజెక్టును నిర్మించడంతో పాటు కర్నూలు టూ బళ్ళారి జాతీయ రహదారిని నిర్మిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్న ఎంపీ... సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆలూరు పరిశీలకులు ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకట శివుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, హొళగుంద మండల అధ్యక్షుడు తిప్పయ్య, మాజీ అధ్యక్షుడు శేషగిరి , మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని గూడూరులో కార్మికుల భారీ ప్రదర్శన

మన గళం గూడూరు: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మెలో భాగంగా గూడూరులో సిఐటియూ ఆధ్వర్యంలో 200 మంది కార్మికులతో భారీ ప్రదర్శన మరియు ఆందోళన చేపట్టడం జరిగింది

ప్రదర్శన వాల్మీకి గుడి దగ్గర నుండి రాజా వీధి ఎమ్మార్వో కార్యాలయం, గొల్ల వీధి, కర్నూలు రోడ్డు, ద్వారా పాత బస్టాండ్ వరకు సాగింది, అనంతరం బస్టాండ్ సెంటర్లో సిఐటియు మండల నాయకులు ,వెంకటేశ్వర్లు, అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి

జే, మోహన్, అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగేంద్రమ్మ, హమాలి యూనియన్ నాయకులు కృప, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు శేషమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శాంతన్న, ఆటో యూనియన్ నాయకులు రాజు లు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై నిర్బంధాలు పెడుతూ రకరకాల చట్టాలను తీసుకొచ్చింది, దేశవ్యాప్తంగా సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన 22 సమ్మెలకు ఈ సమ్మెకు చాలా వ్యత్యాసం ఉన్నది, ఇతర 16 డిమాండ్లు ఉన్న అన్నిటిలోనూ లేబర్ కోడ్లను అడ్డుకోవడం ప్రధాన అంశం, లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులతో పాటు చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వంలోకి నెట్టబడతారు, ఇలాంటి పరిస్థితుల్లో లేబర్ కోడ్ లను అమలు చేస్తే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు పోతుంది ప్రస్తుతం లేబర్ కోడ్లు అమలు కాకుండానే గత పది సంవత్సరాల నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అనేక ప్రయోగాలు సాగిస్తున్నాయి, లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులు చేసిన కష్టాన్ని కూడా కడుపుకి తినే అదృష్టం లేకుండా పోతుంది, ప్రస్తుతం భారతదేశం అంతా ఎనిమిది గంటల పని విధానం అమలవుతుంటే మన రాష్ట్ర ప్రభుత్వం 12 గంటలు చేయాలని క్యాబినెట్లో నిర్ణయం చేస్తున్నది,ఇది చట్ట విరుద్ధమని, ప్రస్తుతం పని చేస్తున్నటువంటి ఆశ, అంగన్వాడి, మున్సిపాలిటీ, మధ్యాహ్న భోజనం, ఐకెపి,ఆర్పి, తదితర రంగాల కార్మికులపై రకరకాల యాప్ లు తీసుకొచ్చి పని ఒత్తిడి చేస్తున్నారు, సంఘటిరంగ కార్మికుల విషయానికొస్తే ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేస్తే హమాలి కార్మికునికి, ఆటో కార్మికునికి సాయంత్రం ఇంటికి పోయేసరికి 500 రూపాయలు కూడా చేతికి రావడం లేదు, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల కుటుంబాలను పోషించలేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు,1990లో సుప్రీంకోర్టు అధ్యయనం చేసి స్వయంగా కేంద్ర ప్రభుత్వానికి జీవో ఇస్తూ కార్మికులందరికీ 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని చెప్పింది, కనీసం అందులో సగం కూడా అందని కార్మికులు ఉన్నారు, ఏదో 10,000 ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేదులుకుంటున్నాయి, ప్రభుత్వాలు పదివేల రూపాయలు ఇచ్చి సంక్షేమ పథకాలు మీకు రావు అని తెగేసి చెప్తున్నారు,మరి కార్మికుల్లో పేదవాళ్ళు కనపడలేదా, ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గానికి అంతా తీరని అన్యాయం చేస్తూ బడా పెట్టుబడిదారులకు సబ్సిడీల రూపంలో రాయితీల రూపంలో వేల కోట్ల రూపాయలు వారికి దారా దత్తం చేస్తున్నారు, దేశంలో ఉన్నటువంటి జనాభాలో 90% జనం పేదవాళ్లే, అలాంటి పేదవాళ్ల గోడు పట్టించుకునే నాధుడే లేక పోతున్నారు, దేశంలో ప్రవేటీకరణ అతివేగంగా పెరుగుతా ఉంది కుబేరుల జాబితా పెరుగుతూనే ఉంది పేదల నిరుపేదలుగా మారుతున్నారు, ఈ దేశంలో రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు పెరుగుతున్నాయి ప్రతి మనిషి మీద వందల వేళలో అప్పు భారం ఉంది మరి దేశాన్ని పాలిస్తున్నటువంటి పాలకులు దేశం ఇంత అప్పుల్లో ఉంది అని ఒక్కసారైనా ఆలోచించారా లేకపోతే ఎంపీ అయినా ఎమ్మెల్యే అయినా మంత్రి అయినా ముఖ్యమంత్రి అయిన ఇంత అప్పు ఉంది అని ఒకరైన ఆత్మహత్య చేసుకున్నారా ఎవరు చేసుకోలేదు ఆత్మహత్యలు చేసుకుంది ఎవరు ? పంట పండలేదు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు అని రైతు ఆత్మహత్య చేసుకున్నాడు, చదువుకొని తల్లిదండ్రులకు భారమై ఉద్యోగం రాక నిరుద్యోగినైపోయాను అని చదువుకున్నవాడు



ఆత్మహత్య చేసుకున్నాడు కుటుంబాలను పోషించే లేక అప్పుల బాధతోపేదవాడు ఆత్మహత్య చేసుకుంటున్నాడు ఇలా ప్రజలే ఆత్మహత్య చేసుకుంటున్నారే తప్ప ప్రజల కోసం దేశం కోసం ఏ నాయకుడు ఆత్మహత్య చేసుకోలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలని ఈ సమ్మె నిర్వహించడం జరిగింది . ఇకనైనా ప్రభుత్వాలు కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అక్రమంగా తెచ్చినటువంటి నాలుగు నల్ల చట్టాలను రద్దుచేసి కార్మికుల కనీస వేతనం 26,000 ఇచ్చి వారికి ఈ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, పని భద్రత కల్పించి కార్మికులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా తీసుకోవాలని, వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు సుజాత, తదితర కార్మికులు పాల్గొన్నారు

# భర్త ఇలా చేస్తే భార్యకు నార్మల్ డెలవరీ ఖాయం..



మన గళం మాతృత్వం గొప్పతనం మాటల్లో చెప్పలేనిది. అమ్మ, నాన్నలము కాబోతున్నాం అనే ఆ ఫీలింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇక తమకు పుట్టబోయే బిడ్డ కోసం ఆ కపుల్స్ ఎన్నో కలలు కంటారు.అంతే కాకుండా తమ భార్య చాలా ఆరోగ్యంగా ఉండి, ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వాలని ప్రతి భర్త కోరుకుంటాడు. అయితే ఇప్పుడున్న మహిళలు చాలా మంది సీజెరియన్ అంటే భయపడుతున్నారు. ఆ తర్వాత వచ్చే గర్భాశయ ప్రాబ్లమ్స్, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సీ సెక్షన్‌కు నో చెబుతున్నారు. నార్మల్ డెలవరీ కోసం చాలా ట్రై చేస్తున్నారు.అంతే కాకుండా చెకప్ టైమ్‌లో కూడా డాక్టర్స్‌ను నార్మల్ డెలవరీ టిప్స్ చెప్పని అడుగుతుంటారు. ఎలాంటి టిప్స్ పాటిస్తే నార్మల్ డెలవరీ అవుద్ది? ఎన్నో నెల నుంచి నార్మల్ డెలవరీ కోసం చిట్కాలు పాటించాలి. ఎలాంటి ఫుడ్ తీసుకోవాలి. ఇలా చాలా రకాలుగా వారికి వారే ప్రశ్నలు వేసుకుంటారు. అయితే తన భార్యకు నార్మల్ డెలవరీ కావాలంటే భర్త పక్కన ఉండి తప్పకుండా ఇలాంటి టిప్స్ ఫాలో కావాలి అంట. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం. భర్త తన పేరెంట్స్ ఉన్నారుగా అని లైట్ తీసుకోకుండా తన భార్యకు ఎప్పుడూ దగ్గరిగా ఉండాలంట. ప్రతి విషయాన్ని ఆమెతో షేర్ చేసుకుంటూ.. తనను హాప్పీగా ఉంచాలి. చాలా మంది ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు అనారోగ్య సమస్యల బారిన పడుతుంటారు. కొందరికి ఫుడ్ తినాలనిపించదు. కాళ్ల వాపులు లాంటి సమస్యలు ఎదురవుతాయి. అయితే ఆ సమయంలో భర్త పక్కనే ఉండి మసాజ్ చేయడం, ఇష్టమైన ఫుడ్ వండిపెట్టడం. సమయానికి మంచి మంచి ఫ్రూట్స్ అందించడం లాంటిది చేయాలంట. గర్భంతో ఉన్న సమయంలో ఆ మహిళ ఎక్కువగా ఇంట్లోనే గడుపుతుంది. దీంతో అది ఆమెకు ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించవచ్చు. అందువలన ఏదైనా మంచి ప్రదేశానికి తీసుకెళ్లడం చేయాలి. పచ్చటి గాలి, ప్రకృతి లాంటి దగ్గరకు తీసుకెళ్లడం ద్వారా ఆమె మైండ్ రిలీఫ్ అవుద్ది. అలాగే మీరు మీ బిడ్డతో మాట్లాడటం, బేబీ బంప్‌పై చేయి పెట్టి తన కదలికలు గమనిస్తూ ఉండటం కూడా చేయాలంట. దీని ద్వారా బాండింగ్ పెరుగుతుంది.

# బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే..



మన గళం మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు.దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి.

# హృతిక్ రోషన్‌తో పనిచేయడం ఎంతో సరదా..!

మన గళం జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'. 2019లో విడుదలై ఘనవిజయం సాధించిన 'వార్'కు ఇది సీక్వెల్. తాజాగా, ఈ సినిమా షూట్ పూర్తి కావడంతో టీమ్ అంతా సెలబ్రేట్ చేసుకుంది. ఈ విషయాన్ని అభిమానులతో ఎక్స్ వేదికగా పంచుకున్నారు ఎన్టీఆర్. "ఎన్నో జ్ఞాపకాలను ఇచ్చిన 'వార్ 2' చిత్రీకరణ పూర్తైంది. హృతిక్ రోషన్‌తో పనిచేయడం ఎంతో సరదాను ఇచ్చింది. అపారమైన ఆయన ఎనర్జీ లెవెల్స్ అంటే నాకెంతో అభిమానం. ఆయన నుంచి చాలా నేర్చుకున్నా. దర్శకుడు అయాన్ ముఖర్జీ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేయడానికి సిద్ధమయ్యారు" అని పేర్కొన్నారు. మరోవైపు, హృతిక్ కూడా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టి భావోద్వేగానికి గురయ్యారు. "మనసంతా భావోద్వేగాలతో నిండిపోయింది. 149 రోజుల షూట్‌లో చేసిన అద్భుతమైన యాక్షన్, వేసిన డ్యాన్సులు, అయ్యిన గాయాలు.. అన్నీ మరపురానివి. ఎన్టీఆర్‌తో కలసి పనిచేయడాన్ని గౌరవంగా భావిస్తున్నా" అని అన్నారు. ఆగస్టు 14న సినిమా విడుదల కానుంది. కియారా అడ్వాణీ కథానాయిక. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు.



# 'బ్యాడ్ గర్ల్' విడుదలకు గ్రీన్ సిగ్నల్..!




మన గళం తమిళం నుంచి వస్తున్న వివాదాస్పద చిత్రం బ్యాడ్ గర్ల్. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి శివరామన్ కథానాయికగా నటిస్తుంది. వర్షా భరత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా విడుదలకు సెన్సార్ పలు అడ్డంకులు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సినిమా విషయంలో సెన్సార్ బోర్డు మీదా కోర్టు వరకు కూడా వెళ్లాడు వెట్రిమారన్. అయితే ఎన్నో వివాదాలు ఎదుర్కోన్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ చెప్పిన పలు కట్‌లకు చిత్రబృందం అంగీకరించడంతో సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది బోర్డు. ఈ క్రమంలోనే ఈ చిత్రం విడుదలకు సిద్ధంమైంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ పోస్ట్ పెట్టింది. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే ఓ అమ్మాయి కథ ఈ చిత్రం. ఆచారాలు, కట్టుబాట్లు పాటించే కుటుంబంలో పుట్టిన ఈ అమ్మాయి తనకు నచ్చిన వాడిని ఎలా ఏంపిక చేసుకుంది. ఈ క్రమంలో ఆ అమ్మాయి జీవితంలో ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ. ఏ గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

# అలాంటి సినిమాలు చేయడానికి నేను రెడీ అంటున్న ముద్దుగుమ్మ రాశి ఖన్నా



మన గళం టాలీవుడ్ క్రేజీ బ్యూటీ రాశి ఖన్నా.. ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ బబ్లీ బ్యూటీ. రాశీ ఖన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు జోడీగా నటిస్తూ దూసుకుపోయింది ఈ అమ్మడు. అలాగే తమిళ్ లోనూ ఛాన్స్ లు అందుకుంది. తెలుగులో స్టార్ హీరో ఎన్టీఆర్ నటించిన జై లవ కుశ సినిమాలోనూ నటించింది. టాలీవుడ్ క్రేజీ బ్యూటీ రాశి ఖన్నా.. ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ బబ్లీ బ్యూటీ. రాశీ ఖన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు జోడీగా నటిస్తూ దూసుకుపోయింది ఈ అమ్మడు. అలాగే తమిళ్ లోనూ ఛాన్స్ లు అందుకుంది. తెలుగులో స్టార్ హీరో ఎన్టీఆర్ నటించిన జై లవ కుశ సినిమాలోనూ నటించింది. కానీ ఈ అమ్మడు అంతగా అవకాశాలు రావడం లేదు. దాంతో ఇటీవలే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేసింది. దాంతో ఇప్పుడు బాలీవుడ్ పైనే ఈ చిన్నది ఫోకస్ పెడుతుంది. దాంతో రాశీ ఖన్నా టాలీవుడ్ కు దూరం అవుతుంది అని అంటున్నారు కొందరు అభిమానులు. కానీ ఈ అమ్మడు అవకాశం వస్తే ఏ బాషలోనైనా నటించి మెప్పిస్తాను అంటుంది. ప్రస్తుతం యంగ్ బ్యూటీస్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. వారికి గట్టిపోటీ ఇచ్చేలా రాశీ ఖన్నా కూడా గగ్లామర్ గేట్లు ఎత్తేసి కవ్విస్తుంది. ఈ మధ్య కాలంలో రాశిఖన్నా పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే కుర్రకారుకు నిద్ర పట్టడం లేదు. ఆ రేంజ్ లో అందాలతో అదరగొడుతుంది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉంటే తాజగా రాశిఖన్నా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కమర్షియల్ చిత్రాలు మాత్రమే కంటెంట్ ఉన్న సినిమాల్లోనటించడం తనకు ఇష్టమని చెప్పుకొచ్చింది రాశీ ఖన్నా.ఈ ముద్దుగుమ్మ మాట్లాడుతూ.. 'నాకు కమర్షియల్ సినిమాలంటే చాలా ఇష్టం. కమర్షియల్ సినిమాలంటే వెంటనే ఓకే చెప్పేస్తా.. కానీ అలాంటి చిత్రాలు చేయడానికి ఇంకా చాలా సమయం ఉంది. అలాంటి ఆఫర్స్ వస్తూనే ఉంటాయి. నేను నటిగా ఎదగాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నా.. మంచి కంటెంట్ ఉన్న సినిమాల్లో అవకాశం వస్తే ఆ సినిమానే మన ఎదుగుదలకు కారణం అవుతుంది. నటిగా నన్ను నేను నిరూపించుకోవడానికి మరో అవకాశం దక్కుతుంది. అలాంటి సినిమాలు ఎక్కువగా చేయాలని కోరుకుంటున్నా. చాలా కాలంగా సౌత్‌లో సినిమాలు చేస్తున్నా.. కానీ అలాంటి చిత్రాలే హిందీలో చేస్తే ఎలాంటి ఎగ్జైయిట్‌మెంట్ ఉండదు అని రాశిఖన్నా చెప్పుకొచ్చింది..

# ఆలియా భట్‌కు చేదు అనుభవం..! ఫేక్ బిల్లులతో.. రూ.77 లక్షల మోసం



మన గళం బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ కు తీవ్ర చేదు అనుభవం ఎదురైంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తన వద్ద వ్యక్తిగత సహాయకురాలిగా పని చేసిన వేదిక ప్రకాశ్‌శెట్టి ఆర్థిక వ్యవహారాల్లో తప్పుడు లెక్కలు చూపి రూ.77 లక్షల మేర మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పుడీ విషయం బాలీవుడ్‌తో పాటు టోటల్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. 2021 నుంచి 2024 మధ్య కాలం వరకు ఆలియా పర్సనల్ అసిస్టెంట్ గా పని చేసిన వేదికా ప్రకాశ్ శెట్టి. ఆలియా నిర్మాణ సంస్థ ఎటర్నల్ సన్‌షైన్ ప్రొడక్షన్స్ ఆర్థిక లావాదేవీలన్నింటినీ చక్క బెట్టేది. అయితే, ఆలియా తల్లి, సినీ నటి సోని రజ్‌దాన్ ఇటీవల కొన్ని లెక్కలపై అనుమానం వచ్చి పరిశీలించగా, వేదిక తప్పుడు బిల్లులు సమర్పిస్తూ భారీ మొత్తాన్ని కాజేసిందని అర్థమైంది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. ఆలియాకు సంబంధించిన ప్రయాణాలు, మీటింగ్స్, ఈవెంట్ ఖర్చుల పేరుతో పాటు ఆలియా వ్యక్తిగత ఖాతాల్లోంచి కూడా వేదిక ఫేక్ బిల్లులు సమర్పించి రూ.77 లక్షల మేర వంచించిందని, పోలీసులు వెల్లడించారు. ఆపై ఈ వ్యవహారం కాస్త వెలుగులోకి రావడంతో పోలీసుల దర్యాప్తు మొదలవగానే వేదికా పరారయ్యింది. రాజస్థాన్ అక్కడి నుంచి కర్ణాటక, ఆపై పూణే వంటి ప్రాంతాల్లో తిరుగుతూ చివరకు బెంగళూరులో పోలీసులకు చెక్కింది. దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని ముంబైకి తరలించారు.

## ఆర్సీబీ జట్టు మరో అరుదైన ఘనత..!



మన గళం ఆర్సీబీ జట్టు మరో అరుదైన ఘనతను అందుకుంది. ఐపీఎల్-2025 టైటిల్‌ను గెలుచుకున్న కోహ్లీ టీమ్.. ఇప్పుడు సీఎస్కేను దాటేసి మరో రేర్ ఫీట్ నమోదు చేసింది. అదేంటో ఇప్పుడు చూద్దాం.. ఏళ్లుగా అందని ద్రాక్షగా ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీని ఎట్టకేలకు సొంతం చేసుకుంది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు. ఐపీఎల్-2025 సీజన్‌లో విజేతగా నిలిచి తమ చిరకాల కోరికను నిజం చేసుకుంది. ఫైనల్ ఫైట్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి చాంపియన్‌గా అవతరించింది. ఇలా చరిత్ర సృష్టించిన ఆర్సీబీ ఇప్పుడు మరో అరుదైన ఘనతను అందుకుంది. క్యాష్ రిచ్ లీగ్‌లో మోస్ట్ వాల్యుబుల్ టీమ్‌గా రికార్డు సృష్టించింది బెంగళూరు. ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్‌ను కోహ్లీ టీమ్ అధిగమించింది. దీని గురించి మరింతగా తెలుసుకుందాం.. ఊహించని రీతిలో.. : ఐపీఎల్‌లో మోస్ట్ వాల్యుబుల్ టీమ్‌గా ఆర్సీబీ (269 మిలియన్లు) నిలిచింది. ఆ జట్టు విలువ రూ.2,256 కోట్లకు చేరుకుంది. గతేడాదితో పోలిస్తే ఆ టీమ్ బ్రాండ్ వాల్యూ 18.5 శాతం పెరగడం విశేషం. అత్యధిక విలువ కలిగిన జట్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచింది ముంబై ఇండియన్స్ (242 మిలియన్లు). గత సంవత్సరంతో పోలిస్తే ఈ జట్టు విలువ 18.6 శాతం పెరిగింది. ఇంతకుముందు వరకు టాప్‌లో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ (235 మిలియన్లు) మూడో స్థానానికి పడిపోయింది. గతేడాదితో పోలిస్తే ఆ జట్టు బ్రాండ్ వాల్యూ కేవలం 1.7 శాతం మాత్రమే పెరిగింది.

పంజాబ్ అదరహో.. : బ్రాండ్ వాల్యూ జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ తర్వాతి స్థానాల్లో కోల్‌కతా నైట్ రైడర్స్ (227 మిలియన్లు), సన్‌రైజర్స్ హైదరాబాద్ (154 మిలియన్లు), ఢిల్లీ క్యాపిటల్స్ (152 మిలియన్లు), రాజస్థాన్ రాయల్స్ (146 మిలియన్లు), గుజరాత్ టైటాన్స్ (142 మిలియన్లు), పంజాబ్ కింగ్స్ (141 మిలియన్లు), లక్నో సూపర్ జెయింట్స్ (122 మిలియన్లు) నిలిచాయి. పంజాబ్ జట్టు అందరి కంటే ఎక్కువగా తమ బ్రాండ్ వాల్యూను పెంచుకుంది. గతేడాదితో పోలిస్తే ఆ టీమ్ విలువ ఈసారి 39.6 శాతం పెరగడం విశేషం. ఇక, ఐపీఎల్ టోర్నీ బ్రాండ్ వాల్యూ 13.8 శాతం పెరిగి 3.9 బిలియన్ల (భారత కరెన్సీలో సుమారుగా రూ.32,721 కోట్లు)కు చేరుకుంది.

## ప్రమాదంలో రితికా హుడా కెరీర్..!



మన గళం భారత రెజ్లింగ్‌లో భావి తారగా ప్రశంసలు అందుకుంటున్న రితికా హుడా కెరీర్ ప్రమాదంలో పడింది. దేశంలో తొలి అండర్ -23 ఛాంపియన్‌గా చరిత్ర సృష్టించిన రీతికా .. అనూహ్యంగా డోప్ పరీక్షలో పట్టుబడింది. ఆసియా ఛాంపియన్‌షిప్స్ ముందు మార్చి 15న నిర్వహించిన టెస్టులో ఆమె విఫలం అయింది. రితికా మూత్ర నమూనాలో నిషేధిత ఎస్ 1 అనబాలిక్ ఆండ్రోజెనిక్ స్టిరాయిడ్స్ ఉన్నట్టు గుర్తించారు. దాంతో, జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ నాడా ఆమెపై నాలుగేళ్ల నిషేధం విధించే అవకాశముంది. కానీ, ప్రస్తుతానికైతే ఏడాది సస్పెన్షన్‌తో సరిపెట్టింది. సీనియర్ స్థాయికి చేరువైన రితికా డోప్ పరీక్షలో దొరికిపోవడం భారత్‌కు పెద్ద షాక్. ఈ ఏడాది చివర్లో జరుగబోయే వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో ఆమె పాల్గొనడం సాధ్యంకాకపోవచ్చు. అయితే.. రెజ్లర్ మాత్రం తానేమీ తప్పు చేయలేదని చెబుతోంది. 'నాకు నిషేధం గురించి విషయం తెలియదు. నేను ఏ పొరపాటు చేయలేదు. విచారణలో నాడా అధికారులకు, రెజ్లింగ్ సమాఖ్యలకు పూర్తిగా సహకరిస్తాను. ప్రస్తుతం నేను ఇంతకంటే ఏమీ చెప్పలేను. డోప్ టెస్టులకు మరొకసారి (బీ శాంపిల్) శాంపిల్ ఇవ్వాలని అనుకుంటున్నా' అని రీతికా పీటీఐతో అంది. పారిస్ ఒలిపింక్స్‌లో 76కిలోల విభాగంలో విఫలమైన రితికా.. ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో వెండి పతకం సాధించింది. ఆ తర్వాత మంగోలియాలో జరిగిన యూడబ్ల్యూడబ్ల్యూ ర్యాంకిగ్ సిరీస్‌లోనూ సత్తా చాటి గోల్డ్ మెడల్ కొల్లగొట్టిందీ యంగ్‌స్టర్.

## రెండో స్థానానికి దీప్తి శర్మ..!



మన గళం: భారత మహిళల జట్టు ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అదరగొట్టింది. ఇంగ్లండ్ పర్యటనలో తిప్పేస్తున్న ఆమె టీ20 బౌలర్ల ర్యాంకిగ్స్‌లో రెండో స్థానానికి దూసుకెళ్లింది. గత ఆరేళ్లుగా టాప్ -10లో ఉంటున్న దీప్తి.. ఒక ర్యాంక్ ఎగబాకి టాప్ 2గా నిలిచింది. అగ్రస్థానంలో ఉన్న పాకిస్థాన్ సదియా ఇక్బాల్‌కు, దీప్తికి 8 పాయింట్ల తేడానే ఉంది. టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ఆల్‌రౌండర్‌కు కెరీర్లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. పేసర్ రేణుకా సింగ్ 6లో, రాధా యాదవ్ 18లో, తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి 11 స్థానాలు మెరుగుపరచుకొని 43వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. గత కొంత కాలంగా అంతర్జాతీయ క్రికెట్‌లో దీప్తి నిలకడగా రాణిస్తోంది. ఈమధ్యే ముక్కోణపు వన్డే సిరీస్ గెలుపొందడంలో ముఖ్య భూమిక ఆమెదే. అనంతరం ఇంగ్లండ్ పర్యటనలో కూడా దీప్తి బ్యాటుతో, బంతితో చెలరేగిపోతోంది. మూడో టీ20లో మూడు వికెట్లు తీసిన భారత స్టార్ టీ20ల్లో తన ర్యాంక్‌ను మెరుగుపరచుకుంది. ఇంగ్లండ్ బౌలర్లలో ఇసీ వాంగ్ 57వ, లారెన్ ఫిలర్ 68వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. టాప్ -20లో నలుగురు : బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన టాప్ -5లో చోటు దక్కించుకుంది. ఇంగ్లండ్ గడ్డపై పరుగుల వరద పారిస్తున్న మంధాన మూడో ర్యాంక్ కైవసం చేసుకుంది. మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 12వ స్థానంలో ఉండగా ఈమధ్యే పునరాగమనం చేసిన షఫాలీ వర్మ 13, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 15 వ స్థానంలో ఉన్నారు.

## మల్డర్ విధ్వంసం... జింబాబ్వే విలవిల...! ఇరవై ఏళ్లలో అది పెద్ద ఓటమి..!



మన గళం ఈమధ్యే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ విజేతగా అవతరించిన దక్షిణాఫ్రికా జైత్రయాత్ర కొనసాగుతోంది. లార్డ్స్‌లో ఆస్ట్రేలియాకు షాకిచ్చిన సఫారీలు కొత్త సీజన్‌లోనూ తమకు తిరుగులేదని చాటుతున్నారు. ఇప్పటికే తొలి టెస్టులో జింబాబ్వేను చిత్తుచేసిన ప్రొటిస్ జట్టు.. రెండో మ్యాచ్‌లోనూ భారీ విజయం సాధించింది. వియాన్ మల్డర్ (367 నాటౌట్) బ్యాటుతో, బంతితో చెలరేగగా.. ఇన్నింగ్స్ 236 పరుగుల తేడాతో గెలుపొందింది. దాంతో, ఆతిథ్య జట్టు రెండు టెస్టుల సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. పరుగుల పరంగా చూస్తే ఈ 20 ఏళ్లలో జింబాబ్వేకు ఇదే అతిపెద్ద ఓటమి కావడం విశేషం. సుదీర్ఘ ఫార్మాట్‌లో దక్షిణాఫ్రికా విజయపరంపర కొనసాగిస్తోంది. జింబాబ్వే పర్యటనలో రికార్డు విజయంతో సిరీస్‌లో ముందంజ వేసిన సఫారీ జట్టు రెండో మ్యాచ్‌లో ఏకపక్షంగా గెలుపొంది క్లీన్‌స్వీప్ చేసింది. రెండు టెస్టుల్లోనూ సమిష్టిగా విఫలమైన జింబాబ్వే భారీ తేడాతో సిరీస్ కోల్పోయింది. బులవాయోలో జరిగిన రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రికార్డు ట్రిపుల్ సెంచరీతో చెలరేగిన వియాన్ మల్డర్(367 నాటౌట్) జట్టుకు భారీ స్కోర్ అందించాడు. 626 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన దక్షిణాఫ్రికా కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ బౌలర్లు ప్రత్యర్థి బ్యాటర్ల భరతం పట్టారు. స్పిన్నర్ ప్రెనలెన్ సుబ్రయెన్ ధాటికి జింబాబ్వే 170కే కుప్పకూలి ఫాలో ఆన్ ఆడింది. రెండో ఇన్నింగ్స్‌లో పేసర్ కార్బిన్ బాష్ ఆదిలోనే ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. అయితే.. నిక్ వెల్చ్(55), కెప్టెన్ క్రెగ్ ఇర్విన్(49)లు కీలక భాగస్వామ్యంతో జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, బాష్ విజృంభణతో జింబాబ్వే వరుసగా వికెట్లు కోల్పోయింది. తనక చివంగను ముత్తుస్వామి ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 236 పరుగులతో విక్టరీ కొట్టింది. ఈ సిరీస్‌లో విశేషంగా రాణించిన సఫారీ సారథి మల్డర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు లభించాయి.

## వింబుల్డన్ లో టాప్ సీడ్స్‌కు ఎదురన్నదే లేదూ..!





మన గళం టైటిల్‌కు మరింత చేరువైన సబలెంక.. తొలిసారి సెమీస్‌లో అమెరికా స్టార్ తుది దశకు చేరిన వింబుల్డన్ లో టాప్ సీడ్స్‌కు ఎదురన్నదే లేకుండా పోయింది. అంచనాలును అందుకుంటూ పురుషుల సింగిల్స్‌లో టేలర్ ఫ్రిట్జ్, మహిళల సింగిల్స్‌లో అరీనా సబలెంకా అలవోకగా సెమీస్ బెర్తు సాధించారు. ఈ ఏడాది సూపర్ ఫామ్‌లో ఉన్న అమెరికా సంచలనం క్వార్టర్ ఫైనల్లో కరెన్ కచనోవ్ (రష్యా)ను ఓడించాడు. మ్యాచ్ మధ్యలో పాదం నొప్పి ఇబ్బంది పెట్టినా అతడు పట్టువిడువలేదు. ప్రత్యర్థిని 6-3, 6-4, 1-6, 7-6 (4)తో మట్టికరిపించి తొలిసారి ఈ గ్రాస్ కోర్ట్ గ్రాండ్‌స్లామ్ సెమీస్‌కు దూసుకెళ్లాడు. నిరుడు యూఎస్ ఓపెనర్ రన్నరప్ అయిన ఫ్రిట్జ్ వింబుల్డన్‌లోనూ టైటిల్‌కు మరింతగా సమీపించాడు. క్వార్టర్ ఫైనల్లో తొలి సెట్‌ను సునాయసంగా గెలుచుకున్న అమెరికా స్టార్.. రెండో సెట్‌లోనూ 17వ సీడ్ కెరెన్‌కు ఛాన్స్ ఇవ్వలేదు. అయితే.. మూడో సెట్‌లో పుంజుకున్న కరెన్ 6-1తో ఫ్రిట్జ్‌కు షాకిచ్చాడు. నిర్ణయాత్మక నాలుగో సెట్‌లో ఒక్క పాయింట్ తేడాతో పైచేయి సాధించిన అతడు సెమీస్ చేరుకున్నాడు. ఫైనల్ బెర్త్ కోసం డిఫెండింగ్ ఛాంపియన్ అల్కరాజ్ లేదా అన్‌సీడెడ్ కామ్ నొర్రీతో తలపడనున్నాడు. మహిళల విభాగంలో ఫేవరేట్ అయిన సబలెంకా తన మార్క్ ఆటతో లారా సీగెముండ్‌కు చెక్ పెట్టింది. పదునైన సర్వ్‌లు, బలమైన షాట్లతో విరుచుకుపడిన బెలారస్ భామ వరుసగా మూడోసారి సెమీఫైనల్లో అడుగుపెట్టింది. ఆద్యంతం హెూరాహెూరీగా సాగిన పోరులో సబలెంకా 4-6, 6-2, 6-4తో లారాను ఓడించింది.

## భారత్ ఆశాకిరణంగా స్వింగ్ సిరాజ్..!

మన గళం 'మర్రి చెట్టు నీడలో మొక్కలు పెరుగవు' జగమెరిగిన ఈ తెలుగు సామెతకు తిరుగులేదు! అవును బలవంతుడు ఉన్న చోట బలహీనులకు చోటు లేదనేది ఈ నానుడి అర్థం. ఇప్పుడిది ఎందుకు చెప్పుకోవాల్సి వస్తుందంటే భారత పేస్ దిగ్గజం జస్‌ప్రీత్ బుమ్రా వెలుగులో హైదరాబాదీ మహమ్మద్ సిరాజ్‌కు సరైన గుర్తింపు లభించలేదు. ఇది మూమ్మాటికి నిజం. వేగం, స్వింగ్, ఫిట్‌నెస్ ఇలా ఏ రకంగా చూసినా బుమ్రా కంటే సిరాజ్ తక్కువేమి కాదు. కానీ అతడి ప్రతిభకు తగిన గుర్తింపు రాలేదని అభిమానుల ఉవాచ. 2020లో ఆస్ట్రేలియాపై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అరంగేట్రం చేసిన నాటి నుంచి తాజాగా ముగిసిన బర్మింగ్‌హామ్ టెస్టు వరకు సిరాజ్ భారత చిరస్మరణీయ విజయాల్లో కీలకమయ్యాడు. స్వింగ్‌కు వేగాన్ని జోడిస్తూ ప్రత్యర్థి బ్యాటర్ల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాడు. ఇన్‌స్వింగ్, ఔట్‌స్వింగ్, వాబుల్‌సీమ్.. బంతితో మాయ చేసే 'మియాభాయ్' మరోమారు భారత్ ఆశాకిరణంగా మారాడు. బుమ్రా గైర్హాజరీలో ఆకాశ్‌దీప్‌తో కలిసి ఇంగ్లండ్ పతనంలో కీలకమైన 'డీఎస్పీ' సిరాజ్‌పై ప్రత్యేక కథనం. మహమ్మద్ సిరాజ్.. భారత క్రికెట్‌కు దొరికిన ఆణిముత్యం! ఆటోరిక్షా నడపుకునే సాధారణ హైదరాబాదీ కుటుంబంలో పుట్టిన సిరాజ్ అంచలంచెలుగా ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకం. టెన్నిస్ బాల్‌తో క్రికెట్ ప్రస్థానం మొదలుపెట్టి స్వదేశం, విదేశమన్న తేడా లేకుండా వికెట్ల వేట కొనసాగిస్తున్న నయా స్వింగ్ సుల్తాన్ సిరాజ్. ఇప్పటి వరకు భారత్ తరఫున 38 టెస్టులాడిన సిరాజ్ 30.95 సగటుతో 109 వికెట్లు తీశాడు. ఇందులో నాలుగుసార్లు 5 వికెట్లు, 6 సార్లు 4 వికెట్ల ప్రదర్శన కనబరిచాడు. బుమ్రాతో కలిసి ఆడినప్పుడు 33.82 సగటు కనబరిచిన అతడు.. బుమ్రా లేని టెస్టుల్లో ఏకంగా 25.20 సగటుతో వికెట్లు నేలకూల్చాడు. ఇక్కడే స్పష్టమైన తేడా కనిపిస్తున్నది. బుమ్రా నీడలో సిరాజ్ ప్రతిభ వెలుగులోకి రాలేదన్నది. కొత్త బంతితో నిప్పులు చెరిగే సిరాజ్.. బుమ్రాకు ఏ మాత్రం తగ్గకుండా వికెట్లు తీసిన తీరు అంకెల్లో తేటతెల్లమవుతున్నది. బుమ్రాపై అతిగా ఆధారపడే టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌కు తానున్నానంటూ సిరాజ్ మరోమారు చెప్పకనే చెప్పాడు. ఇదిలాఉంటే స్పిన్‌కు సహకరించే స్వదేశీ పిచ్‌లపై అంతగా ప్రభావం చూపని ఈ హైదరాబాదీ విదేశాల్లో టీమ్‌ఇండియాకు ఆయువుపట్టుగా నిలుస్తున్నాడు. ఇప్పటి వరకు అతను తీసిన వికెట్లలో అధిక భాగం (90 వికెట్లు) విదేశాల్లోవే కావడం విశేషం. ఆపత్కాలంలో ఆపద్బాంధవుడిగా.. : కెప్టెన్ బౌలర్‌గా ముద్రపడ్డ సిరాజ్ ప్రత్యర్థి బ్యాటర్లకు ఎప్పుడూ కొరకరాని కొయ్యే. అలుపెరగకుండా బౌలింగ్ చేయడంలో అందరికంటే ముందుండే అతడు తనదైన రోజున బ్యాటర్లను గడగడలాడించడంలో ముందుంటాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్టుకు వేదికైన ఎడ్జ్‌బాస్టన్‌లో సిరాజ్ ఆరు వికెట్ల ప్రదర్శన చరిత్రలో నిలిచిపోయే సందర్భం. నిర్జీవమైన పిచ్‌పై బుల్లెట్ లాంటి బంతులు సంధిస్తూ సిరాజ్.. ఇంగ్లండ్ నడ్డివిరిచాడు. వికెట్లను గిరాటేయడమే లక్ష్యంగా ఈ హైదరాబాదీ సంధించిన స్వింగ్ బంతులకు ఇంగ్లండ్ దగ్గర సరైన సమాధానం లేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో వరుస బంతుల్లో దిగ్గజ రూట్‌తో పాటు ప్రమాదకర స్టోక్స్‌ను సిరాజ్ ఔట్ చేసిన తీరు నభూతో నభవిష్యత్. లెగ్‌సైడ్ ఊరించే బంతితో రూట్‌ను బోల్తా కొట్టించిన సిరాజ్..సూపర్ బౌన్సర్‌తో స్టోక్స్‌ను గోల్డెన్‌డక్‌గా పెవిలియన్ పంపాడు.

ఇన్నేండ్ల టెస్టు కెరీర్‌లో స్టోక్స్ తొలిసారి డకౌట్‌గా వెనుదిరిగిన క్షణం అభిమానులు మరిచిపోలేనిది. ఇంగ్లండ్ గడ్డపై ఇన్నేండ్లుగా ఊరిస్తున్న ఐదు వికెట్ల ప్రదర్శనను సొంతం చేసుకున్న సిరాజ్.. కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో ఆకాశ్‌దీప్‌నకు అండగా నిలిచిన తీరు ప్రస్తావించదగినది. బుమ్రా లేని లేటును ఏమాత్రం కనిపించకుండా టీమ్‌ఇండియా పేస్ దళానికి నాయకత్వం వహిస్తూ ఆకాశ్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణకు మార్గనిర్దేశం చేసిన పద్ధతి మరువలేనిది. అయితే ఈ అద్భుత ప్రదర్శన వెనుక సిరాజ్ మొక్కవోని దీక్ష దాగున్నది. బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో బుమ్రా ప్రభలో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన సిరాజ్ సమయం వచ్చినప్పుడల్లా సత్తాచాటుతూనే ఉన్నాడు.

గోడకు కొట్టిన బంతిలా : బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తర్వాత జరిగిన చాంపియన్స్ ట్రోఫీ ఎంపికలో సెలెక్టర్లు అనూహ్యంగా సిరాజ్‌ను పక్కకు పెట్టారు. పాత బంతితో బంతిని సరిగ్గా స్వింగ్ చేయడం లేదనే అపవాదుతో సిరాజ్‌కు ఏమాత్రం తలతూగని హర్షిత్ రానాను ఎంపిక చేశారు. దుబాయ్ పిచ్‌లపై రానా ప్రదర్శన చూసిన అభిమానులు ముక్కున వేలేసుకున్న పరిస్థితి. ఇక్కడే సిరాజ్ తనలో మేటి బౌలర్‌ను నిద్రలేపాడు. దేశవాళీ సీజన్ రంజీల్లో హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన సిరాజ్..విదర్భతో మ్యాచ్‌లో అదరగొట్టి తనపై వచ్చిన విమర్శలకు బంతితోనే సమాధానం చెప్పాడు. అక్కడితో ఆగకుండా ఐపీఎల్‌లోనూ గుజరాత్ టైటాన్స్ తరఫున మెరుపులు మెరిపించాడు. భారీగా పరుగులు సమర్పించుకుంటాడనే ముద్రను చెరిపేస్తూ గుజరాత్ తరఫున 15 మ్యాచ్‌ల్లో 32.93 సగటుతో 16 వికెట్లు తీశాడు. ఇందులో 151 డాట్‌బాల్స్ వేసి ఔరా అనిపించుకున్నాడు. ఇలా తన ప్రతిభకు మరిన్ని మెరుగులు అద్దుకున్న సిరాజ్..అండర్సన్-టెండూల్కర్ సిరీస్‌లో మెరుపులు మెరిపిస్తున్నాడు.

జాంటీ సిరాజ్.. : సిరాజ్ పేస్ బౌలర్‌గానే కాదు మెరుపు ఫీల్డర్‌గానూ మన్ననలు పొందుతున్నాడు. బర్మింగ్‌హామ్ టెస్టులో జడేజా బౌలింగ్‌లో జోష్ టంగ్ కొట్టిన షాట్‌ను ముందుకు దూకుతూ అమాంతం ఒక్కచేత్తో సిరాజ్ అందుకున్న తీరు మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది. 'మహమ్మద్ జాంటీ సిరాజ్' అంటూ భారత క్రికెట్ దిగ్గజ సచిన్ పొగిడిన తీరే దీనికి నిదర్శనం. మేటి ఫీల్డర్లను మరిపిస్తూ ఒక పేసర్ ఇలాంటి క్యాచ్ పట్టడాన్ని అభిమానులు ఫిదా అవుతున్నారు. సహచర హైదరాబాదీ, ఫీల్డింగ్ కోచ్ దిలీప్ శిక్షణలో రాటుదేలిన సిరాజ్ బౌలింగ్‌లోనే కాదు ఫీల్డింగ్‌లోనూ అదరగొడుతున్నాడు.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310